జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 100 విశాఖపట్నం | ఆదివారం 03 డిసెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఎపికి "మైచౌంగ్" తుపాను గండం

## నేడు మచిలీపట్నం - నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం..

## 4, 5 తేదీల్లో దక్షిణ కోస్తాపై తీవ్ర ప్రభావం

## తీరప్రాంత జిల్లాలకు భారీ వర్షాలు


## ముంచుకొస్తున్న మైచౌంగ్ తుపానుపై అప్రమత్తమైన కేంద్రం

## నేడుమచిలీపట్నం - నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం

## జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ సమావేశం

## ఏపీ, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలు అప్రమత్తం

## కంట్రోల్ రూంల ఏర్పాటు



అమరావతి, : తుపాన్ తరుము కొస్తోంది. ఆగ్నే య బంగాళా ఖాతంలో కొనసాగుతున్న వాయు గుండం రాగ ల 48 గంటల్లో తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావర ణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా గంట కు 10 కి మీ వేగంతో కదిలి పుదుచ్చేరికి తూర్పు-ఆగ్నే యంగా 560 కి.మీ.చెన్నైకి తూర్పు- ఆగ్నేయంగా 580 కి.మీ., బావట్లకు ఆగ్నేయంగా 760 కి.మీ మరియు మచిలీపట్నానికి ఆగ్నేయంగా 740 కి.మీ. వద్ద శనివారం ఉదయానికి కేంద్రీ కృతమై ఉంది, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ, మరింత బలపడి నైరుతి బంగాళా ఖాతంలో తీవ్ర వాయుగుండంగా మారుతుందని, అది వాయువ్య దిశగా కదిలి మరింత బలపడి తుఫానుగా మారి దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ ,ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి 4వ తేదీ సాయంత్రం నెల్లూరు - మచిలీపట్నం మధ్య తీరము దాటే అవకా శం ఉన్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది. తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈనెల నేటి నుంచి 5 వతేదీ వరకు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

**తీర ప్రాంత జిల్లాలపై ప్రభావం**

తుపాన్‌కు మైఛౌంగ్ అని పేరు పెట్టారు. రాష్ట్రంలోని తీర ప్రాంత జిల్లాల అన్నింటి పై తుపాన్ ప్రభావం ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. కృష్ణా, గుంటూరు, బాప ట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలుజారీ చేస్తోంది. నెల్లూరు, తిరుప తి, చిత్తూరు జిల్లాల్లో గడిచిన మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజా వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈనెల 6వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఆది వారం నుండి కోస్తా తీరం వెంబడి గంటకు 55 -75 కీమీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని 5వ తేదీన కొన్ని జిల్లాల్లో అతి తీవ్రభారీ వర్షాలు నమోదైయ్యే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ అంబేద్కర్ సూచించారు.

(మిగతా 2లో..)

# మిచాంగ్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి: జగన్



తాడేపల్లి: మిచాంగ్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యల్లో ఎలాంటి లోటూ రాకూడదని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండం కాస్తా తీవ్ర వాయుగుండంగా ఏర్పడి తుపానుగా మారే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఈ మేరకు తుపాను పరిస్థితులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు సీఎం జగన్. ఈ నెల 4వ తేదీన ఏపీలోని నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉండటంతో అధికారులంతా సన్నద్ధంగా ఉండాలన్నారు సీఎం జగన్. 'తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి. సహాయక చర్యల్లో ఎలాంటి లోటూ రాకూడదు. తుపాను పరిస్థితులు నేపథ్యంలో అన్నిరకాల చర్యలు తీసుకోవాలి. సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభావిత జిల్లాల కలెక్టర్లు సర్వసన్నద్ధంగా ఉండాలి. కరెంటు, రవాణా వ్యవస్థలకు అంతరాయాలు ఏర్పడితే వెంటనే వాటిని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. తుపాను ప్రభావం అధికంగా ఉన్న తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. అవసరమైన చోట సహాయశిబిరాలు ఏర్పాటు చేయాలి.రక్షిత తాగునీరు, ఆహారం, పాలు శిబిరాల్లో ఏర్పాటు చేసుకోవాలి. ఆరోగ్య శిబిరాలను కూడా ఏర్పాటు చేసుకోవాలి' అని సీఎం జగన్ ఆదేశించారు.

# డిసెంబర్ చివరి వారంలో..

# ఆల్ తెలుగు ప్రజా పార్టీ భారీ బహిరంగసభ...






విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజా పార్టీ విజయవాడ వేదికగా భారీ బహిరంగ సభను డిసెంబరు చివరి వారంలో 10 లక్షల సభ్యత్వంతో భారీ ర్యాలీతో సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆల్ తెలుగు ప్రజా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు.శనివారం ఆల్‌తెలుగు ప్రజాపార్టీ విజయవాడ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ATPP ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, కటికల రవి కుమార్ లతో పాటు పార్టీ వివిధ విభాగాల ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ చివరి వారంలో నిర్వహించనున్న ఈ సభకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 కార్ల తో,సాంస్కృతిక బృందాలతో ర్యాలీని నిర్వహించి విజయవాడ ప్రాంతంలో భారీ సభను ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు.ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ వివిధ సంఘాల నాయకులు,అనుబంధ సంఘాల సభ్యులు, పార్టీ కార్యకర్తలు తమ తమ వాహనాలలో బంధుమిత్రులతో, సాంస్కృతిక బృందాలతో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



## ముగిసిన జలశక్తి శాఖ కీలక సమావేశం

అమరావతి: కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం ముగిసింది. ప్రాజెక్టులపై తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల పరిష్కారానికి చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను త్వరలో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. కేంద్ర జలశక్తి శాఖ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు (సీఎస్‌లు), సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సీడబ్ల్యూసీ, కృష్ణా బోర్డు ఛైర్మన్‌లు నేరుగా పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న చంద్రబాబు



విజయవాడ: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉన్న కనీస దుర్గమ్మ దర్శనానికి శనివారం సతీసమేతంగా చంద్రబాబు లాగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో చంద్రబాబుకి స్వాగతం పలికిన ఇన్చార్జి ఈవో, ఆలయ ఈఈ కోటేశ్వరరావు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. జగన్మాతకు ప్రత్యేక పూజలను చంద్రబాబు దంపతులు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ ఈ కోటేశ్వరరావు, ఏఈఓ చంద్రశేఖర్, స్థానాచార్యులు ఇతర అధికారులు అమ్మవారి చిత్రపటం ప్రసాదాలను చంద్రబాబు దంపతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎంపీ కేసినేని నాని జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం తో పాటు తెదేపా నేతలు కేశినేని చిన్ని, ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ, అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, మాజీ మంత్రులు దేవినేని ఉమా కొల్లు రవీంద్ర మాజీ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య బోండా ఉమా మాజీ ఎంపీ మాగంటి బాబు ద్వితీయ శ్రేణి తృతీయని కార్యకర్తలు నాయకులు ఉన్నారు.ఈనెల ఐదో తేదీన శ్రీశైలం మల్లన్న సేవలో చంద్రబాబు పాల్గొననున్నారు. అలాగే రానున్న రోజుల్లో కడప దర్గా, గుణదల మేరీ మాత చర్చిలను తెలుగుదేశం అధినేత చంద్రబాబు దర్శించుకోనున్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి: మాయావతి



లక్నో: దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి డిమాండ్ చేశారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ఆమె ఈ డిమాండ్ చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ఈ మీటింగ్‌ను నిర్వహించారు. కుల గణన కోసం దేశంలోని అన్ని దిక్కుల నుంచి డిమాండ్ వస్తున్నట్లు ఆమె తెలిపారు. కుల గణన డిమాండ్‌తో బీజేపీ నిద్రలేని రాత్రులు గడుపుతోందని విమర్శించారు. జాతీయ స్థాయిలో సరైన పద్ధతిలో కుల గణన చేపట్టాలని, ప్రజలకు అందాల్సిన హక్కుల్ని అందేలా చూడాలని మాయావతి డిమాండ్ చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 4వ తేదీన ప్రారంభంకానున్నాయి. డిసెంబర్ 22వ తేదీ వరకు 15 సిట్టింగ్స్ ఉంటాయి.

## గాజాపై దాడులు : 178 మంది మృతి



గాజా : ఇజ్రాయెల్ సైన్యం గాజాపై మళ్లీ దాడులు ప్రారంభించింది. వారం రోజుల కాల్పుల విరమణ అనంతరం ఇజ్రాయెల్ శుక్రవారం ఉదయం నుంచే దాడులు ప్రారంభించింది. మళ్లీ మొదలైన ఈ దాడుల్లో 178 మంది మృతి చెందారని, సుమారు 589 మందికి గాయపడ్డారని గాజాలోని హమాస్ నియంత్రిత ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. అయితే తాజా దాడులకు హమాస్‌నే కారణమని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) ఆరోపించింది. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై క్షిపణులు ప్రయోగించారు. దీంతో మళ్లీ దాడులు ప్రారంభించడం జరిగింది అని ఐడిఎఫ్ శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా పేర్కొంది. ఇజ్రాయెల్- హమాస్ సంధి ప్రకారం.. నవంబర్ 24-30 తేదీ వరకు 80 మంది ఇజ్రాయిలీలు, 24 మంది విదేశీపౌరులను హమాస్ విడుదల చేయగా.. 240 మంది పాలస్తీనా ఖైదీదలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. అయితే గాజాలో 17 మంది మహిళలు, పిల్లలతో సహా 136 మంది బంధీలుగా ఉన్నారని ఐడిఎఫ్ తెలిపింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ సైన్యం గాజాలోని నివాస ప్రాంతాలపై దాడులు కొనసాగిస్తోంది. దక్షిణ గాజాలోని ప్రాంతాలను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ శుక్రవారం ఐడిఎఫ్ కరపత్రాలను జారవిడిచింది.



## "మురుగు శుద్ధి" వాహనములు ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ జయరాం



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి :పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ కమిషనర్జయరాం ఆధ్వర్యంలో మరియు శాసన సభ్యుల వారి చేతుల మీదుగా ది.02-12-2023 వ తేదిన స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం క్రింద NSKFDC, SC కార్పోరేషన్ ద్వారా మూడు "మురుగు శుద్ధి" వాహనములు ప్రారంభించినారు. ఈ సందర్భంగా శాసన సభ్యుల వారు మాట్లాడుతూ మురుగునీరు ,చెత్త నిర్మూలనకు మురుగు శుద్ధి వాహనాలను ప్రభుత్వం వారు అందుబాటులోకి తీసుకోని వచ్చిందన్నారు. స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం క్రింద NSKFDC ఆర్థిక సహాయంతో స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా ఎంపిక చేయబడిన మూడు వేల లీటర్ల కెపాసిటి గల డిస్లడ్జింగ్ మురుగుశుద్ధి వాహనాలను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. ఒక్కొక్క వాహనమునకు 5గురు లబ్ధిదారులు ఉంటారు. ఈ కార్యక్రమము లో నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుకి ఘన స్వాగతం పలికిన బుద్దా వెంకన్న



"విజయవాడ" ప్రజాపాలన ప్రతినిధి : ఇంద్రకీలాద్రి బెజవాడ కనకదుర్గమ్మను దర్శించడానికి విచ్చేసిన జాతీయ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు భువనేశ్వరి కిపూలమాలవేసి శాలువాతో సత్కరించిఘన స్వాగతం పలికివేద పండితుల మధ్య మంత్రాచరణతో దంపతులకు పట్టు వస్త్రాలు బహూకరించి ఆశీర్వచనం చేయించినఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ విప్ బుద్ధ వెంకన్న.ఈ కార్యక్రమంలో కొల్లు రవీంద్ర నెట్టెం రఘురాం బుద్ధ వెంకన్న కేశినేని శివనాథ్ చిన్ని నాగుల్ మిరా బోండా ఉమా జలీల్ ఖాన్ బోడే ప్రసాద్ అశోక్ బాబు బూరగడ్డ వేద వాసు కోవెలమూడి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

### ముస్లీం మైనారిటీ అవగాహన సమావేశానికి హాజరైన:టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహాన్ రాజు



రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి : ముస్లిం మైనార్టీల సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం రాజంపేట పట్టణ కేంద్రంలోని న్యూఆంధ్ర కళ్యాణ మండపం నందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్రాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజంపేట నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ప్రారంభిస్తారని, గద్దెనెక్కి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా, కనీసం కార్పొరేషన్ కి నిధులు కేటాయించలేదని విమర్శించారు.అంతేకాకుండా ఉర్దూ పాఠశాలను మూసివేసి, గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఒక ఉర్దూ ఉపాధ్యాయుడిని కూడా నియమించకపోవడం దారుణమన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉర్దూ డీఎస్సీ నిర్వహించి 1100 పోస్టులను భర్తీ చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.బైజూస్ ట్యాబ్స్ లో ఉర్దూ పాఠాలు లేకపోవడం అనేది ముస్లిం విద్యార్థుల పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షత కాదా అని ప్రశ్నించారు. రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రంజాన్ తోఫా అందించిందని దానిని కూడా వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.నాడు తెలుగుదేశం హయాంలో మైనారిటీ సంక్షేమం కోసం భవనాలు నిర్మిస్తే నేడు వైసీపీ ప్రభుత్వంలో దాడులు చేసి భూములు కబ్జా చేస్తుందని ఎద్దేవా చేశారు.అదేవిధంగా తెలుగుదేశం హయాంలో ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేశారని,ఇమామ్ లకు 5000, మ్యూజిన్ లకు 3000 గౌరవ వేతనం కూడా ఇచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో పలువురు రాష్ట్ర జిల్లాస్థాయి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## గంధ మహోత్సవపు గోడ పత్రికను ఆవిష్కరించిన దర్గా కమిటీ సభ్యులు

కనిగిరి :ప్రజాపాలన ప్రతినిధి :కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం సిఎస్ పురం రోడ్డులో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ హాజరత్ మహబూబ్ సుభాని గంధ మహోత్సవము దర్గా కమిటీ వారు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరము 27వ తేదీన జరిగే 47వ గంధ మహోత్సవపు గోడపత్రికను



శనివారం దర్గా కమిటీ సభ్యులు షేక్ హాజీ గౌస్, కోడి గుంపుల నాయబ్ రసూల్, మీరా మొహిద్దిన్, ఖాజా రహమతుల్లా, పులి నాయబ, అస్లీమ్ ముస్లిం సోదరులు ఆవిష్కరించారు. ఏడవ తేదీన జరిగే గంధ మహోత్సవంలో భక్తులు మహబూబ్ సుబహాని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని దర్గా కమిటీ వారు పేర్కొన్నారు.

## అక్కాయిపాలెం అభివృద్ధి కై ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జిల శ్రద్ధ ప్రశంసనీయం.- స్పెషల్ ఆఫీసర్, ఏవో కాశీవిశ్వనాథ్



వేటపాలెం, డిసెంబర్ 02, ప్రజాపాలన : అక్కాయిపాలెం పంచాయతీ అభివృద్ధి కై ఎమ్మెల్యే కరణం.బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కర ణం.వెంకటేష్ ల శ్రద్ధ ప్రశంసనీయమని, స్పెషల్ ఆఫీసర్, ఏవో కాశీ విశ్వనాథ్ అన్నారు.చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండ లం, అక్కాయిపాలెం గ్రామసచివాలయం పరిధిలో, బైపాస్ సమీపంలోని, లక్ష్మీపురం గురవయ్య కాలనీలో, రు.24లక్షల వ్యయంతో,మంచినీటి బావి, వాటర్ట్యాంక్, పైపుల ఏర్పాటు తదితర వాటి కొరకు, ప్రత్యేక పూజలు చేసి, నిర్మాణపనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి హయాంలో, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ప్రత్యేక శ్రద్ధతో, మాజీ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ జంగిలి వెంకట రామారావు, అనునిత్యం పంచాయతీ అభివృద్ధి కై పడే తపన, అక్కాయిపాలెం పంచాయతీ పరిధిలో, గతంలో ఎన్నడూ లేని విధంగా మెరుగైన అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మాజీ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ జంగిలి వెంకటరామారావు మాట్లాడుతూ, తమ పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇంచా ర్జ్ వెంకటేష్ లకి, జీవితాంతం ఋణపడిఉంటామని స్పష్టం చేశారు. వీలైనంతత్వరలో ఆయా కాలనీల ప్రజలందరికీ, మంచినీటి వసతి ఏర్పా టవుతుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయశాఖ ఏ ఓ.కాశీ విశ్వనాథ్, మాజీసర్పంచ్ జంగిలి వెంకట రామారావు, సెక్రటరీ పూర్ణ కుమారి, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రాజు, కర్ర వెంకటేశ్వర్లు, విజయ్, కాలనీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం: డాక్టర్ పరమశివం



తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వీపర్ గాను, స్నావార్ గాను 2008 నుంచి పనిచేస్తున్న మహిళలను (యస్ సి , యస్ టి,బిసి) కులానికి చెందిన వారు ఉన్నారు వీరందరూ దేవుడి సేవలో తక్కువ జీతానికి పని చేస్తున్న వారే . వీరందరినీ శనివారం విధులకు హాజరు కానవసరం లేదని మీ అవసరం మాకు లేదని ఎటువంటి నోటీసులు గాని లేదా వారు ఎందుకు తీసేసారు సవివరమైనటువంటి కారణం గాని లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్విద్ధ్వంగా విధుల నుంచి బయటికి నెట్టి వేశారు . ఈ విషయమై పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ పరమశివ న్ అధికారులను ప్రశ్నించగా సరి అయిన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు వీరందరికీ న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని ఒకవేళ ఇదే నిర్లక్ష్యపు ధోరణి కొనసాగించినట్లయితే బహుజనులు అందరం కలిసి అధికారులు దిగివచ్చి న్యాయం చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డాక్టర్ పరమశివం పేర్కొన్నారు.


## జేడీ ఓటు..ఎవరికి చేటు...?

విజయవాడ, డిసెంబర్ 2,: సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మరోసారి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయన విశాఖపట్నం నుంచే పార్లమెంటుకు పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఆయన రాజకీయ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. కొత్త పార్టీ అవసరం ఉందని ఇటీవల ఆయన చేసిన ప్రకటన కొంత రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. విశాఖ పార్లమెంటు నుంచి జనసేన తరుపున ఇప్పటికే పోటీ చేసి ఓటమి పాలయిన తర్వాత ఆయన పార్టీకి గుడ్ బై చెప్పి వచ్చేశారు. స్వతంత్రంగా పార్టీ పెట్టడమా? లేక ఆమ్ ఆద్మీ వంటి పార్టీలో చేరి ఆయన అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారా? అన్నది ఆసక్తి కరంగా మారింది.ఆయన టీడీపీ, వైసీపీలు కాకుండా కొత్త పార్టీ పెట్టి అభ్యర్థిగా పోటీ చేయడానికి మాత్రం అంతా సిద్ధం చేసుకుంటున్నారు. విశాఖపట్నంలోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. అక్కడి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానంటూ హామీ ఇస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలోనూ ఆయన వైఖరి స్పష్టంగానే ఉంది. అవసరమైతే బిడ్ వేస్తామని కూడా ఆయన ప్రకటించారు. అలా ఆయన విశాఖ నుంచే మరోసారి పోట ?చేయడానికి జేడీ లక్ష్మీనారాయణ రెడీ అవుతున్నారు. ఈసారి జనసేన, టీడీపీ పొత్తు ఖరారు కావడంతో ఆయన కొత్త పార్టీ నుంచే అభ్యర్థిగానే పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే ఆయన పోటీలో ఉంటే ఎవరికి నష్టమన్న లెక్కలు రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే వేసుకుంటుండటం విశేషం.జేడీ లక్ష్మీనారాయణకు సొంత ఇమేజ్ ఉంది. ఆయనకంటూ కొంత ఓటు బ్యాంకు సహజంగానే ఉంటుంది. నిజాయితీ కలిగిన అధికారిగా పేరుండటమే కాకుండా, సామాజికవర్గం పరంగా కూడా కొంత కలసి వచ్చే అంశమే. పైగా విశాఖ వంటి నగరంలో అన్ని రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఉండటం కూడా జేడీకి కలసి వచ్చే అంశంగానే పరిగణిస్తున్నారు. గత ఎన్నికల్లో జేడీ వల్లనే టీడీపీ అభ్యర్థి భరత్ తక్కువ ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన పురంద్రీశ్వరికి 34 వేలు ఓట్లు రాగా, జనసేన తరుపున బరిలో నిలిచిన జేడీ లక్ష్మీనారాయణకు 2.88 లక్షల ఓట్లు వచ్చాయి. కొంత పార్టీ, మరికొంత వ్యక్తిగత ఇమేజ్తోనే ఆయనకు ఆ స్థాయి ఓట్లు వచ్చాయి.ఇప్పుడు జనసేన, టీడీపీ అభ్యర్థి బరిలో ఉన్నప్పటికీ, జేడీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ఆ కూటమికే నష్టమన్న అంచనాలు వినిపిస్తున్నాయి. జనసేన ఓట్లన్నీ జేడీకే పడతాయన్న టాక్ బలంగా వినపడుతుంది. దీంతో పాటు ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా లక్ష్మీనారాయణ సొంతం చేసుకునే అవకాశముంది. అందువల్ల జేడీకి వచ్చే ప్రతి ఓటు టీడీపీ, జనసేన కూటమికి పడేవేవన్న లెక్కలు బాగా వినపడుతున్నాయి. అందుకే టీడీపీ జేడీని పార్టీలోకి ఆహ్వానించేందుకు సిద్ధమయిందని మొన్నటి వరకూ వార్తలు హల్ చల్ చేశాయి. కానీ దానిపై జేడీ క్లారిటీ ఇచ్చేశారు. ఆయన కొత్త పార్టీ ఎప్పుడు పెడతారు? ఏ పార్టీ అన్నది ఇప్పుడు పొలిటికల్గా హాట్ టాపిక్ అయింది.

## మొబైల్ హంట్ తో భారీగా ఫోన్ల రికవరీ

తిరుపతి, డిసెంబర్ 2, :ఈ రోజుల్లో చాలా మంది ఫోన్ను పోతుంటాయి. పోగొట్టుకున్న ఫోన్ మళ్లీ దొరుకుతుందన్న గ్యారంటీ ఉండదు. ఫోన్ పోయిందంటే చాలు ఇక ఆశలు వదులుకోవాల్సిందే. పోలీసులకు ఫిర్యాదు చేసినా అది దొరికే నమ్మకం ఉండదు. అలాంఇ తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్రెడ్డి తీసుకుంటున్న నిర్ణయంతో పోగొట్టుకున్నవారి ఫోన్లు తిరిగి వారి చేతికి వచ్చేస్తున్నాయి. మొబైల్ హంట్ (వాట్సాప్ నెంబర్ 9490617873) అప్లికేషన్ సేవల ద్వారా వాట్సాప్కు వచ్చిన ఫిర్యాదులపై గతంలో జిల్లా వ్యాప్తంగా సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు 6 విడతలలో రూ. 2,93,40,000/- విలువ గల 1630 సెల్ ఫోన్ లను రికవరీ చేసి సదరు బాధితులకు అందించారు.గత రెండు నెలల రోజుల వ్యవధిలోనే సుమారు రూ. 1.08 కోట్ల విలువ గల 600 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు. ఇప్పటి వరకు మొబైల్ హంట్ అప్లికేషన్ ద్వారా ఇప్పటి వరకకు రూ.4.1కోట్ల విలువ గల మొత్తం 2230 మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా వాటిని రికవరీ చేశారు తిరుపతి పోలీసులుమంచి ఫలితాలు ఇస్తున్న మొబైల్ హంట్ అప్లికేషన్ సేవలు తిరుపతి తిరుమల సందర్శనకు నిత్యం వేలాది మంది యాత్రికులు వచ్చి వెళు తుంటారు. తిరుపతి బస్సు స్టేషన్, రైల్వే స్టేషన్ తదితర రద్దీ ప్రాంతాలలో మొబైల్ పోగొట్టుకోవడమో లేదా దొంగలించడమో జరుగుతూనే ఉంటుంది. ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి 2023-ఫిబ్రవరి నెలలో మొబైల్ హంట్ (చిఊయిాంఖఖ 9490617873) అప్లికేషన్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. అలా పోగొట్టుకున్న మొబైల్స్ ను ఒక ప్రక్క రికవరీ చేసి, బాధితులకు అందజేస్తూ, మరో ప్రక్క పిక్ పాకెటర్ల కదలికలపై సిసి కెమేరాలతో ప్రవేక్షిస్తూ, విసిబల్ పోలీసింగ్ ను పెంచి అనుమానితులపై గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తూ యాత్రికులకు మెరుగైన సేవలను అందిస్తున్నామన్నారు.

## పవన్ కళ్యాణ్ మరియు మీ సూచనల మేరకు పార్టీ విజయానికి నిరంతరం కృషి చేస్తా



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ పశ్చిమ నియోజకవర్గ.మాజీ ముఖ్య మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అమ్మ వారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసిన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్.. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మరియు మీ సూచన మేరకు మనం జనసేన టిడిపి అధికారం చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తానని. 2024లో తెలుగు తమ్ముళ్లు జనసైనికులు సత్తా నిరూపిద్దాం అని చంద్రన్న తో పోతిన మహేష్ మంతనాలు చేశాడు..ఈ కార్యక్రమంలో బొట్టాసాయికుమార్ ,పులిచేరి రమేష్,.హనుమన్,సబింకర్ నరేష్, పైలా పవన్ , సుఖాసి భాను,సోమీ మహేష్, నోచర్ల పవన్ కళ్యాణ్ ,లండా ప్రశాంత్, బావిశెట్టి శ్రీనివాస్ మరియు అఖిల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుతోనే ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం.



చిత్తూరు ప్రజాపాలన ప్రతినిధి :జోరును కురిసే వర్షంలో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో మంత్రి ఆర్.కె రోజా. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోనే ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం సాధ్యమవుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు.పుత్తూరు మున్సిపాలిటీ పిళ్లారిపట్టు సచివాలయం పరిధిలోని 5 వ వార్డు తాయిమాంబాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం మంత్రి నిర్వహించారు.జోరుని కురిసే వర్షంలో అవ్వ తాతలు అక్క చెల్లెలు ఆప్యాయంగా పలకరిస్తూ వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలను అభివృద్ధి చేయడం కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా పిళ్లారిపట్టు సచివాలయం పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని తెలియ చేశారు. ప్రజా సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకొని సత్వరమే పరిష్కరించాలని సూచించారు.గ్రామ ప్రజలు వర్షం అని కూడా లెక్కచేయకుండా మంత్రి ని ఘన స్వాగతంతో స్వాగతం పలికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సచివాలయం కన్వీనర్, స్టేట్ డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## పలు ఎలెక్షన్ క్యాంపెయిన్ పోలింగ్ కేంద్రాల ను సందర్శించిన పశ్చిమ తహసీల్దార్ జాహ్నవి




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ పశ్చిమ అధికారులు తమ తమ కార్యాలయాలు వదిలేసి కార్యనిర్వహణ దిశగా అడుగులు వేస్తున్నారు. నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో శనివారం జరిగిన ఎలక్షన్ క్యాంపెయిన్ డే లో భాగంగా విజయవాడ పశ్చిమ తహశీల్దారు, (ఏ ఈ ఆర్ ఓ) పి జాహ్నవి తన పరిధిలో గల 50 పోలింగ్ కేంద్రాల ను సందర్శించారు. బి ఎల్ ఓ లకు తగు సూచనలు చేశారు. ఫార్మ్ 6 నందు కొత్తగా ఓటు నమోదు కు వచ్చిన యువత తో ఓటు ఆవశ్యకత వివరించారు. ఆదివారం కూడా పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎల్ ఓ లు అందుబాటు లో వుంటారని ఈ అవకాశం వినియోగించుకోవాలని జాహ్నవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తాటిపర్తి రోడ్డులో మకరత్వారణ ప్రారంభోత్సవం చేసిన మంత్రి ధర్మాన



గొల్లప్రోలు,ప్రజాపాలన ప్రతినిధి : గొల్లప్రోలు మండలం తాటిపర్తి రోడ్డులో గల మకరత్వారణ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్, గొల్లప్రోలు జడ్పిటిసి ఉలవకాయల నాగలోవరాజు, వివిధ గ్రామాల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా ఏపీ జె ఏసి కో-చైర్మన్ గా గంధం ప్రమీల రాణి



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 2: ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం భాగస్వామిగా దాదాపు 100 ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల భాగస్వామ్యంగా ఉన్న ఏపీజేఏసీ అమరావతిలో.. ప్రత్యేకంగా మహిళా విభాగం విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది..అందులో భాగంగా.. తూర్పుగోదావరి జిల్లా ఏపీ.. జె.ఎసి విభాగం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ విభాగంలో జిల్లా కో -చైర్మన్ గా గోకవరం మండలం రంప యర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధాన ఉపాధ్యాయురాలు జి. ప్రమీల రాణి ని ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఏపీ జె ఎసి ట్రైనింగ్ కాలేజ్ రాజమండ్రి రెవెన్యూ భవన్ లో ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సంఘ సభ్యులు పాల్గొని ప్రమీల రాణి కి పలువురి అభినందనలు తెలియజేశారు

## జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి




గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 2: నూతనంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గోకవరం మండల ప్రత్యేక అధికారిని,డ్వామా పీడీ జగదాంబ అన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రత్యేక అధికారిని, డ్వామా పిడి జగదంబ జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, జనవరి నెల ఆఖరికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆడుదాం ఆంధ్రకు క్రీడ మహోత్సవంలో భాగంగా కామరాజుపేట హైస్కూల్ మైదానమును పరిశీలించారు. అనంతరం అచ్చుతాపురం గ్రామంలో చెరువులలో పూడిక తీత పనులను పరిశీలించి ఉపాధి కూలీల మస్తాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరికి రోజుకి 272 రూపాయలు వేతనం వచ్చే విధంగా చూడాలని ఫీల్డ్అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే పద్మజ్యోతి, ఏవో కిషోర్ కుమార్, ఏపీవో పి ఎస్ అప్పలరాజు, పంచాయతీ సెక్రటరీ సి హెచ్ చిన్నకుమార్ రెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ పాలెంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



నరసాపురం, డిసెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం గ్రామంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ అధ్యక్షతన నిర్వహించిన సభలో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సభలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల వలన ప్రజలకు జరుగుతున్న మేలును వివరించారు. ఎవరైనా లబ్దిదారులు మిగిలి ఉంటే వారు సంభదిత కార్యాలయాలకు వెళ్లి నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రచార వాహనంలో ప్రధాని మోడీ సందేశాన్ని సభకు హాజరైన ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), ఎంపీటీసీ ఆకన శ్రీదేవి, బీజేపి నాయకులు మోరంపుడి రాము, కూనపరెడ్డి రాంబాబు, కంచెర్ల నాగేశ్వరరావు, డి.పి.ఆర్.సి విశ్వనాథం, మండల అధికారులు, సచివాలయం, పంచాయతి సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కె.వి.ఎస్ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో జాబ్ మేళా

గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 2: గోకవరంలోని కొల్ల వీరాస్వామి డిగ్రీ కాలేజీ మరియు వికాస ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తేదీ సోమవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వి. వి.ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో దక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ (ప్రొడక్షన్) కోజెంట్ ఈ సర్వీస్ లో బి.పి.ఒ, డిక్సాన్,సియోన్,ఇ-హెచ్ డబ్ల్యు ఎ సుమిత్ మరియు ఇసుజు మోటార్స్ కంపెనీలో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే డి.డి.యు.జి.కె.వై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. పై ఉద్యోగాలకు అర్హత ఎస్ఎస్ సి, ఇంటర్, ఐటిఐ డిప్లమో, బీటెక్ మరియు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై 30 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులేని ఆయన తెలిపారు. వీరికి నెలకే 12 వేల రూపాయలు నుండి 20 వేల రూపాయల వరకు జీతము ఇన్సెంటివ్, భోజనం వసతి రవాణా సౌకర్యము ఆయా ఉద్యోగాలు బట్టి ఉంటుంది. ఆసక్తిగల అభ్యర్థులందరూ ఈ నెల నాలుగో తేదీ సోమవారం కొల్ల వీరాస్వామి డిగ్రీ కాలేజీ గోకవరం వద్ద ఉదయం తొమ్మిది గంటలకు సర్టిఫికెట్ జిరాక్స్ తో హాజరుకావాలని ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలియజేశారు. వివరాలకు సెల్ 9885270488 సంప్రదించవలెనని తెలియజేశారు.

## మహిళ శక్తి చైతన్యంతో టిడిపి జనసేన

# సంకీర్ణ ప్రభుత్వానికి విజయం తథ్యం

### మహిళా శక్తి ముగింపు సమావేశంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: జగ్గంపేట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో కలిసి ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గత 90 రోజులుగా మహాశక్తి చైతన్య రథయాత్రతో మహిళలు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ మహిళా శక్తి పథకాలు కరపత్రాలను పంపిణీ చేసి పథకాల యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించిన మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మీ చైతన్యంతో రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంకీర్ణ ప్రభుత్వం విజయం సాధిస్తుందని ప్రజా వ్యతిరేక పాలన అవలంబిస్తున్న జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు అంతం పలికేందుకు ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతలో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడపిల్ల మొదలుకొని 59 ఏండ్లు వచ్చేవరకు నెలకు 1500 రూపాయలు వారి ఖాతాలో జమ చెయ్యడానికి సంసిద్ధం అవుతుందన్నారు. జగన్ అధికారంలోకి రాకముందు అమ్మఒడి ఇద్దరు పిల్లలకు ఇస్తానని ఆ తరువాత మాట మార్చి ఒక్కరికి ఇచ్చినట్టు కాకుండా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ప్రతి ఏటా బిడ్డకు 15000 చొప్పున సదరు తల్లి ఖాతాలోకి వెయ్యడం జరుగుతుందన్నారు. అలాగే మహిళల మరింత భారంగా మారిన గ్యాస్ బండ ఖర్చు తగ్గించడానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళల ఆర్థిక సామాజిక పురోభివృద్ధికి వారి రక్షణకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాంద్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, పీలా మహేష్, గుండా శివప్రసాద్, దేగల సత్తిబాబు, నేదురి గణేష్, రాయి సాయి, కింగం రామకృష్ణ, కొండ్రోతు శ్రీను, సాంబత్తుల చంద్రశేఖర్, మారిశెట్టి రాధా, పాలచర్ల సత్యనారాయణ, నేదూరి శ్రీను, మారిశెట్టి గంగ, ఎండి కాజా, సందక శంకర్, గెద్ద అప్పలరాజు, చేలికాని హరిగోపాల్,ముక్క పాలు బాబు, గేద్దమూరి బాబ్జి, పాకలపాటి రవి వర్మ, పుర్రె వీరబాబు, కోట సత్యవతి, పోలినాటి ధర్మానంద కుమారి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్లఅనంతలక్ష్మి, రాపాక లక్ష్మి, చెక్క మరియ,గెద్దాడ సత్యవేణి, గొల్లపల్లి శ్రీదేవి, గుండుపల్లి సుజాత, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మీ, కడారి లక్ష్మి,అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్ కు గ్యారంటీ



బాపట్ల జిల్లా ప్రజపాలన డిసెంబర్ 2: జనసేన పార్టీ,జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు లిబాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీలి కార్యక్రమం ను బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో నేడు కొండుబోట్లపాలెం గ్రామం లో జనసేన పార్టీ, జనసైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి విధి విధానాలు వివరిస్తూ లిభవిష్యత్ కు గ్యారంటీలి పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి లిభవిష్యత్తు గ్యారెంటీలి సంక్షేమ పథకాలు గురుంచి వివరించారు.బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ లినామన వెంకట శివన్నారాయణలి మాట్లాడుతూ...ఓట్ల కోసం రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ మేనిఫెస్టోలు తయారు చేస్తుంటే, వాటన్నిటికీ భిన్నంగా ప్రజల కోసం , యువత కోసం, పేద బలహీన వర్గాల కోసం ,ప్రజా శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని తయారుచేసిన మేనిఫెస్టో మన జనసేన మరియు తెలుగుదేశం ఉమ్మడి మేనిఫెస్టోమన ప్రభుత్వం, మన తెలుగుదేశం మరియు జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన మరునాడు నుండే పేదవాడి భారం తీర్చేలా ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుంది ఇంకా ఎన్నో పేద బలహీన వర్గాల ప్రజల కోసమే తయారు చేయబడ్డ మేనిఫెస్టో మన తెలుగుదేశం మరియు జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కాబట్టి ఇలాంటి గొప్ప మేనిఫెస్టో గురించి ప్రజలందరికీ తెలియాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది కాబట్టి తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు అంతా కలిసి భవిష్యత్తు గ్యారెంటీ అనే ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, గోగనా అది శేషు, మామిడాల సాంబయ్య, మామిడాల రామాంజనేయులు, కోనపురెడ్డి శ్రీనివాసరావు, తోటకూర వెంకటేశ్వర్లు, తోటకూర బ్రహ్మయ్య, చత్ర గోపి,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని, నియోజకవర్గం యువత తెలుగు యువత ఉమ్మారెడ్డి వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మొద్దుల కొండలు, కొండబోట్ల వారి పాలెం క్లస్టర్ ఇంచార్జి కందుల బాల కోటేశ్వరరావు, కందుల శ్రీనివాసరావు, బూత్ ఇంచార్జి మార్పు ప్రతాప్, శ్రీనివాసరావు, అద్దంకి శ్రీనివాసరావు పల్లం జీవన్, రాంబాబు పాల్గొన్నారు.

## 2025 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనయే రోటరీ క్లబ్ లక్ష్యం

### రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి



చీరాల, డిసెంబర్ 02, ప్రజాపాలన : 2025నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనయే రోటరీ క్లబ్ లక్ష్యం అని,రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి స్పష్టం చేశారు.రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి అఫీషియల్ విజిట్ సందర్భంగా,రోటరీ క్లబ్ క్షీరపురి చీరాల అధ్యక్ష, కార్యదర్శి, నన్నపనేని రామకృష్ణ, నాగ మల్లేశ్వరరావు ల ఆధ్వర్యంలో, చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు వాటర్ మోటార్ ని ప్రారంభిం చి,రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్స్, పసికందులకు జుబ్బాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ద్వారా పేదలకు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ, ఉమెన్ ఎంపవర్మెంట్, విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్య త నిస్తూ, రోటరీ క్లబ్ కుటుంబ సభ్యులుగా, ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి సభ్యులు చేస్తున్న అనేక సేవాకార్యక్రమాలను తెలుసుకొని అభినందనలు తెలియజేస్తూ,పేదవిద్యార్థులకు రోటరీ ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రపంచంలో పోలియోను నిర్మూలించడానికి రోటరీ క్లబ్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. రోటరీ క్లబ్స్ ముఖ్యంగా, బేసిక్ఎడ్యుకేషన్, తల్లి బిడ్డ ఆరోగ్యం, ఆరోగ్యం అండ్ పరిశుభ్రత, వాటర్ అండ్ శానిటేషన్, పేదవారికి ఆర్థిక చేయూత, ప్రపంచ శాంతి తదితర 6 అంశాల మీద రోటరీ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతుందన్నారు. రోటరీ క్లబ్ లో ప్రతి సభ్యుడు కూడా సమాజ అభివృద్ధికి తోడ్పడే వ్యక్తులే నని అన్నారు.అధ్యక్ష, కార్యదర్సులు నన్నపనేని రామకృష్ణ,నాగ మల్లేశ్వరరావు లు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ద్వారా చీరాల గవర్నమెంట్ హాస్పటల్ నందు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, హాస్పిటల్ అభివృద్ధికి మరింత సహాయం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ సుభాషిణి, అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యం.డి.డాక్టర్ తాడివలస దేవరాజు, రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి వ్యవస్థాపక అధ్యక్షులు అడ్డగడ మల్లిఖార్జు న్, మువ్వల వంశీ, హనుమంతరావు, డాక్టర్ విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, యం.వి.మాస్టర్, రావి వెంకట రమణారావు, వెంకటేశ్వరరెడ్డి, ఆ.వి.ఎస్, డాక్టర్ రవితేజ రోటరీ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యలోనే కాదు.. సామాజిక సేవలలోనూ బి.ఆర్.కె.హైస్కూల్ విద్యార్థులే మేటి

**సేవా కార్యక్రమాలలో బి.ఆర్.కె. హైస్కూల్ విద్యార్థులు చదువులో రాణిస్తూ.., సేవా గుణాన్ని చాటుకుంటూ..**



వేటపాలెం, డిసెంబర్ 02, ప్రజాపాలన : చదువులో అత్యుత్తమ ర్యాంకులతో, విశేష ప్రతిభ కనబరుస్తూ, సామాజిక, సాంస్కృతిక, సేవా కార్య క్రమాలలోనూ, చురుకుగా పాల్గొంటూ, వేటపాలెం మండల పరిధిలోని కొత్త పేట బి.ఆర్.కె హైస్కూల్ విద్యార్థులు అందరి మెప్పును పొందు తున్నారు.చదువులో రాణిస్తూ. .,సేవాగుణాన్ని చాటుకుంటూ..,విద్యతోపాటు ఆయా రంగాలలో విశేష ప్రతిభ కనబరుస్తూ, సేవా కార్యక్రమాల లో చురుకుగా పాల్గొంటూ,చదువులోనే కాదు..,సామాజిక సేవాకార్యక్రమాలలోనూ, ఇతరరంగాలలోనూ తామే మేటి అని, కొత్తపేట బి.ఆర్.కె హైస్కూల్ విద్యార్థులు ప్రశంసలు పొందుతున్నారు. నైతిక విలువలను అలవర్చుకొని, విద్యార్థులు అంటే ఇలా ఉండాలనేలా, ఆదర్శంగా నిలిచే లా, హైస్కూల్ సెక్రటరీఅండ్కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బి.రాధాకృష్ణమూర్తి ప్రోత్సాహం ప్రశంసనీయం. సేవా కార్యక్రమాలలో భాగంగా, వేట పాలెం మండల పరిధిలోని, దేశాయిపేట అనాథ వృద్ధశరణాలయంలో, శనివారం శరణాలయ(ఆశ్రమ) నిర్వాహకులకు, హైస్కూల్ యాజమా న్యం,ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి, బియ్యం, కందిపప్పు ఇతర నిత్యావసర వస్తువులను, విద్యార్థులు అందజేశారు.ఈ సందర్భంగా శరణాలయం(ఆశ్రమ)నిర్వాహకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే సామాజిక సేవాగుణాన్ని అలవర్చుకునేలా, విద్యార్థినీ, విద్యార్థులను హైస్కూల్ యాజమాన్యం ప్రోత్సహిస్తున్న తీరు స్ఫూర్తిదాయకమన్నారు. తద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, మంచి నడవడిక అలవర్చుకోవటమే కాకుండా, భవిష్యత్తులో సమాజంలో ఉన్నతస్థాయికి, ఖచ్చితంగా ఎదుగుతారన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. చదువుతో పాటు, అన్ని రంగాలలో బి.ఆర్.కె.హైస్కూల్ విద్యార్థులు రాణించటం, నిజంగా ప్రశంసనీయమన్నారు.ఆల్ఫ్ డే సందర్భంగా ఈ కార్యక్రమా న్ని ఏర్పాటు చేశామని, ప్రతి శుక్రవారం సేవాకార్యక్రమాలను నిర్వహించేలా, ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు హైస్కూల్ అధినేత, ప్రిన్సిపాల్ బి. రాధాకృష్ణమూర్తి స్పష్టంచేశారు.కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు, ఆశ్రమసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎపికి "మైచౌంగ్" తుపాను గండం

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుత వాతా వరణ పరిస్థితుల నేపథ్యంలో సముద్రం అలజడిగా ఉంటు-ందని మత్స్యకారులు మంగళవారం వరకు వేటకు వెటళ్ళొద్దని సూచించారు. రైతులు వ్యవసాయపనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విపత్తుల నిర్వహ ణ సంస్థలో స్టేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశారు. ప్రజలకు అత్యవసర సహాయం, సమాచారం కోసం 24 గంటలు కంట్రో ల్ రూమ్ నెంబర్లు 1070, 112, 18004250101 అందుబాటు-లో ఉండే లా ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని పర్యవేక్షణ చేస్తూ జిల్లాల యంత్రాంగాన్ని విపత్తు నిర్వహణ సంస్థ అప్రమత్తం చేస్తోంది.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


ఆదివారం 03, డిసెంబరు 2023

### అసమానతలపై అసమాన పోరాటం

రెండో కుమారుడు గంగాధర్ చనిపోయినపుడు డైరీలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాసుకున్న వాక్యాలు ఈ క్రింది విధంగా వున్నాయి. 'నాకు రెండవ కొడుకు గంగాధర్ పుట్టాడు. చూడడానికి చాలా అందమైన వాడు. గంగాధర్ అకస్మాత్తుగా జబ్బు పడ్డాడు. వైద్యం కోసం అవసరమైన డబ్బులు లేవు. గంగాధర్ అనారోగ్యంతో ఒక్కసారిగా నా మనసు ప్రభుత్వ ఉద్యోగం చేయాలని ఊగిసలాటలో పడింది. తిరిగి నాకు ఇలా ఆలోచన వచ్చింది. ఒకవేళ నేను ఉద్యోగం చేసేటట్లయితే 7 కోట్ల అంటరాని వాళ్ళ గతి ఏమవుతుంది. వాళ్ళు నా కొడుకు గంగాధర్ కంటే తీవ్రమైన అనారోగ్యం పాలై వున్నారు. సరైన వైద్యం చేయించని కారణంగా ఆ పసి పిల్లవాడు రెండున్నర సంవత్సరాల అల్ప వయసులోనే చనిపోయాడు. వీధిలోని జనం వచ్చారు. అందరూ పిల్లవాడి మృతదేహాన్ని కప్పేందుకు కొత్త గుడ్డ తీసుకు రమ్మన్నారు. గుడ్డ తేవడానికి నా దగ్గర డబ్బులు లేవు. చివరికి నా ప్రియమైన భార్య తన చీర నుంచి ఒక ముక్క చించింది. ఆ చీర ముక్క ఆ పిల్లవాడి మృతదేహంపై కప్పి జనం శ్మశానానికి తీసుకు వెళ్లారు. తర్వాత భూమిలో మృత దేహాన్ని పాతిపెట్టారు. అలాంటిది నా ఆర్థిక పరిస్థితి.'అలాంటి కఠినమైన కడు పేదరికపు రోజుల్ని నేను చూశాను. అలాంటి కఠినమైన అనుభవాలు ఏ నాయకుడికీ ఎదురు కాకూడదు.'అంబేద్కర్ ఆనాడు తాను ఎదుర్కొన్న పరిస్థితులు ఈనాటి సమాజంలో అనేక మంది అణగారిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్నారు. అందుకే ఆయన ఇలా అంటారు. మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి. అందుకోసం దేవుని మీద కానీ, మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు' అని అన్నారు డా. బి.ఆర్. అంబేద్కర్. ఈ నినాదం బట్టి మనకు ఆయన గొప్ప ఆచరణవాదని తెలుస్తుంది. బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురియై, బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో స్వతంత్ర భారత దేశంలో కేంద్ర మంత్రి పదవిని అలంకరించిన మహా మనిషి బాబాసాహెబ్ అంబేద్కర్. భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 సంవత్సరం ఏప్రిల్ 14 నాడు అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన మహెూం అను ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్‌లో) రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్ దంపతుల 14వ, చివరి సంతానంగా జన్మించారు. మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవి సెలవుల్లో మామగారున్న గోరెగావ్‌కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళారు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి గ్రామానికి వెళ్ళడానికి బండిని కుదుర్చుకున్నాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది.అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలు కొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలిదప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధి కుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్‌ను కొట్టి మంచి నీరు తాగకుండా గెంటివేశారు. కులం పేర భీమ్‌రావ్‌ను అవమానాలకు గురి చేశారు. అనేక అవమానాలు ఎదుర్కొంటూనే బిఎ ఉత్తీర్ణులైన అంబేద్కర్.. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తో పాటు ఎన్నో ప్రఖ్యాతి గాంచిన విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించారు. ఎంఎ, పిహెచ్‌డి, న్యాయశాస్త్రంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. విదేశాలలో ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడిగా గుర్తింపు పొందారు.ఇండియాకు తిరిగొచ్చి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టారు. ఇలాంటి సమస్యలను ఎదిరించాలంటే చదువొక్కటే మార్గమని భావించారు. తనలా అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని, చిన్నప్పటి నుంచే తనను తాను రక్షించుకోవడమే కాకుండా, అంటరానితనాన్ని నిర్మూలించే ప్రయత్నం చేశారు. తన వర్గంలోని ప్రజలకు అంబేద్కర్ చదువు చెప్పించి ప్రోత్సహించారు. 'బహిష్కృత హితకారిణి' అనే సంస్థను స్థాపించారు. అంటరానితనంపై పోరాటం చేశారు.. అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని, మనుధర్మాన్ని వ్యతిరేకించారు. 1927లో దళిత జాతుల మహాసభ జరిగింది.. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి కొన్ని వేల మంది వచ్చారు. మహత్ చెరువులోని నీటిని తాగడానికి వారికి అనుమతి లేకపోగా.. అంబేద్కర్ ఆ చెరువులోని నీటిని తాగారు. చరిత్రలో అదో సంచలనం.తరతరాలుగా బడుగు, బలహీన వర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్.. వారి అభ్యున్నతకి రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. అలాగే అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారు. అంతేకాదు ఆర్థికవేత్తగా కూడా ఎంతో గొప్పగా పేరు సంపాదించారు. పారిశ్రామికీకారణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మారు.లండన్‌లో జరిగిన మూడు రౌండ్ టేండ్ సమావేశాలకు హాజరయి నిమ్నవర్గాల హక్కుల కోసం గళమెత్తారు. అంబేద్కర్ పెక్కు గ్రంథాలు రాశారు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్, 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారత దేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. అంబేద్కర్ పార్లమెంట్ సభ్యుడిగా ఎంపికైన తర్వాత వారసత్వ, వివాహ చట్టాలలో లింగ సమానత్వాన్ని వివరించడానికి ప్రయత్నించిన హిందూ కోడ్ బిల్లు ముసాయిదాను పార్లమెంటులో నిలిపివేయడంతో.. 1951లో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. అంబేద్కర్ తన జీవితంలోని ముఖ్యాంశాలను తన ఆత్మకథ 'వెయిటింగ్ ఫర్ ఏ వీసా'లో వివరించారు. జీవితాంతం నిమ్నవర్గాల హక్కులకోసం ఎనలేని పోరాటం చేసిన అంబేద్కర్ తీవ్రమైన అనారోగ్యంతో 1956 డిసెంబర్ 6న తుది శ్వాస విడిచారు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలు నేటి తరానికే కాక భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తిదాయకం. ఆయన రాసిన రాజ్యాంగం 1949 నవంబర్ 26 న రాజ్యాంగ పరిషత్తు చేత ఆమోదించబడింది. నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరుపుతున్నారు. దీని ద్వారా పౌరులకు ప్రాథమిక హక్కులు ఇవ్వబడ్డాయి. అంబేద్కర్‌ను ఏ ఒక్క కులానికో, మతానికో ఆపాదించలేము.ఆయన్ను కులాలకు, మతాలకు పరిమితం చేయడం అంటే ఆ మహనీయుడిని తక్కువ చేసి చూడటమే అవుతుంది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# పశ్చిమ హిమాలయాల్లో ప్రాజెక్టులను సమీక్షించాలి



సహాయక కార్యకలాపాల సమయంలో, వివిధ సంస్థలకు చెందిన సాంకేతిక నిపుణులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సొరంగ ప్రదేశంలోని నేల స్వభావం కారణంగా అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భారీ ఆగర్ డ్రిల్లింగ్ యంత్రం పనిచేస్తుండగా, ఆ చుట్టుపక్కల పర్వత ప్రాంతాల్లో నేల గట్టిగా లేకపోవడం వల్ల శిథిలాలు పడుతుండడాన్ని వారు గమనించారు. పైగా సొరంగం పైభాగం నుండి నిలువుగా కొండను తవ్వడంతో సహా భారీ యంత్రాలతో కార్యకలాపాలు నిర్వహించడం చాలా రిస్క్‌తో కూడినదే. ఎందుకంటే ఆ ప్రకంపనల ధాటికి మళ్లీ సొరంగం కూలిపోవడమో లేదా కొండచరియలు విరిగిపడడమో జరుగుతుందనే భయాందోళనలు కూడా సర్వత్రా వ్యక్తమయ్యాయి. ఈ కారణాలవల్లే ఈ ప్రాజెక్టును చేపట్టినప్పటి నుండి వివిధ రంగాల నిపుణులు, భూగర్భ శాస్త్రవేత్తలు, స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల వారు అందరూ కూడా హెచ్చరిస్తూనే వచ్చారు. రోడ్ల వెడల్పు చేయడం, వాలును తగ్గించడం, పేలుళ్ళు, సొరంగాలు తవ్వడం, శిథిలాలను కిందనున్న నదుల్లోకి తోసివేయడం వంటి చర్యల వల్ల%ూ% సున్నితంగా, పెళుసుగా వుండే హిమాలయ పర్వత ప్రాంతంలో తలెత్తే ప్రమాదాల గురించి అప్రమత్తం చేస్తూనే వున్నారు. ఉత్తరాఖండ్ లోని ఉత్తరకాశీ జిల్లాలో సిల్క్యయారా సొరంగం కూలిపోవడంతో లోపల చిక్కుకుపోయిన 41 మంది కార్మికుల 17 రోజుల వ్యథాభరిత నిరీక్షణకు తెరపడింది. మొత్తంగా కార్మికులందరినీ క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. వీరిలో ఎక్కువమంది వలస కార్మికులే. వీరిని కాపాడేందుకు పలు సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగ కంపెనీలు, విదేశీ నిపుణులు, సైన్యానికి చెందిన ఇంజనీర్లు, ఇతర రంగాల కార్మికులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వైమానిక బలగాలు తీసుకువచ్చిన భారీ, సంక్లిష్టమైన యంత్రాలు, సొరంగాన్ని మూసివేసిన 60 మీటర్ల శిథిలాల గుట్టలు, వాటిని తవ్వేందుకు వివిధ రకాల్లో అనుసరించిన పద్ధతులు, అప్పటికప్పుడు తీసుకున్న అత్యవసర నిర్ణయాలు, ఇవన్నీ ఫలించి ఎట్టకేలకు వారిని రక్షించి బయటకు తీసుకువచ్చే బృహత్తర కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఒక్కొక్క కార్మికుడి కోసం ఒక్కో అంబులెన్సును మోహరించారు. ఇవన్నీ సొరంగం పక్కనే కార్మికుల కోసం ఎదురుచూస్తూ వరుసగా వేచి వున్నాయి. సొరంగం నుండి బయటకు తీసుకురాగానే అక్కడే ఏర్పాటు చేసిన ఫీల్డ్ ఆస్పత్రిలో ప్రాథమిక పరీక్షలు పూర్తయిన అనంతరం వారిని సమీపంలోని చినయాలిసర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వారికి అవసరమైన ప్రత్యేక సదుపాయాలన్నింటినీ ఏర్పాటు చేశారు. ఒకవేళ ఏదైనా తీవ్ర గాయాన్ని లేదా అస్వస్థతను కార్మికులు ఎదుర్కొంటున్నట్లైతే వారి కోసం తీసుకున్న అపారమైన ముందస్తు జాగ్రత్తల్లో ఇవన్నీ పాక్షికమే. అయితే, గత కొద్ది రోజులుగా వారితో జరిపిన ఫోన్ సంభాషణలు, ఇతర రకాల కమ్యూనికేషన్ల ద్వారా వారందరూ బాగున్నారని, ఎలాంటి గాయాలు లేవని తేలింది. కానీ, అదే సమయంలో ఇదంతా కూడా ఒక రకంగా నాటకీయంగా తీసుకున్న చర్యలుగా కూడా కనిపిస్తున్నాయి. ప్రభుత్వాలు కార్మికుల ఆరోగ్యం, వారి భద్రత కోసం అపారమైన ప్రయత్నాలు చేపట్టాయని ప్రజలకు చూపించుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం కూడా చేశారు. అనేకమంది కేంద్ర, రాష్ట్ర మంత్రులు సైతం సంఘటనా స్థలానికి విచ్చేశారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి కూడా వివిధ సమయాల్లో సొరంగం వద్దకు వచ్చి పనులను పర్యవేక్షించారు.అంతా సవ్యంగానే జరిగి, సంతోషకరమైన ఫలితమే వచ్చినందున అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే ప్రస్తుత సంతోషకరమైన వాతావరణాన్ని చూసి అంతా బాగానే వుంటుందని అన్ని స్థాయిల్లోని అధికారులు భావించకూడదు. సున్నితమైన హిమాలయ ప్రాంతంలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడమన్నది ఓ వ్యాపారం మాదిరిగానో లేదా ఏదో సాధారణ పద్ధతిలోనో చేపట్టడానికి వీల్లేదని తెలుసుకోవాలి. ఈ సొరంగం కుప్పకూలడమన్నది పెను విషాదానికి దారి తీసే పరిస్థితే. అయితే సొరంగం మొదట్లోనే ఇది సంభవించింది కాబట్టి సరిపోయింది.900 కిలోమీటర్ల పొడవైన చార్‌ధామ్ హైవే ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించి, అమలు చేస్తున్న సమయంలో ఇదే తీరులో వివిధ సంస్థలు సమన్వయంతో కృషి చేస్తూ, వృత్తిపరమైన సామర్థ్యాలను, వివిధ రంగాల నిపుణుల అభిప్రాయాలను గౌరవించాలని అందరూ భావిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే సిల్క్యయారా సొరంగాన్ని నిర్మిస్తున్నారు. సహాయక కార్యకలాపాల సమయంలో, వివిధ సంస్థలకు చెందిన సాంకేతిక నిపుణులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సొరంగ ప్రదేశంలోని నేల స్వభావం కారణంగా అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భారీ ఆగర్ డ్రిల్లింగ్ యంత్రం పనిచేస్తుండగా, ఆ చుట్టుపక్కల పర్వత ప్రాంతాల్లో నేల గట్టిగా లేకపోవడం వల్ల శిథిలాలు పడుతుండడాన్ని వారు గమనించారు. పైగా సొరంగం పైభాగం నుండి నిలువుగా కొండను తవ్వడంతో సహా భారీ యంత్రాలతో కార్యకలాపాలు నిర్వహించడం చాలా రిస్క్‌తో కూడినదే. ఎందుకంటే ఆ ప్రకంపనల ధాటికి మళ్లీ సొరంగం కూలిపోవడమో లేదా కొండచరియలు విరిగిపడడమో జరుగుతుందనే భయాందోళనలు కూడా సర్వత్రా వ్యక్తమయ్యాయి.ఈ కారణాలవల్లే ఈ ప్రాజెక్టును చేపట్టినప్పటి నుండి వివిధ రంగాల నిపుణులు, భూగర్భ శాస్త్రవేత్తలు, స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల వారు అందరూ కూడా హెచ్చరిస్తూనే వచ్చారు. రోడ్ల వెడల్పు చేయడం, వాలును తగ్గించడం, పేలుళ్ళు, సొరంగాలు తవ్వడం, శిథిలాలను కిందనున్న నదుల్లోకి తోసివేయడం వంటి చర్యల వల్ల%ూ%సున్నితంగా, పెళుసుగా వుండే హిమాలయ పర్వత ప్రాంతంలో తలెత్తే ప్రమాదాల గురించి అప్రమత్తం చేస్తూనే వున్నారు. ఈ కారణాల వల్లనే పశ్చిమ హిమాలయాల్లో తరచుగా, తీవ్ర స్థాయిల్లో విపత్తులు సంభవిస్తున్నాయి. పదే పదే విరిగిపడే కొండ చరియల వల్ల హైవేకి తీవ్రంగా నష్టం వాటిల్లడమో లేక పూర్తిగా మూసుకుపోవడమో జరుగుతోంది. భయంకరమైన వరదలు సంభవిస్తున్నాయి. తపోవన్–విష్ణుగఢ్ జల విద్యుత్ ప్రాజెక్టు పూర్తిగా ధ్వంసమైంది. చార్‌ధామ్ సర్క్యూట్‌లో యాత్రా స్థలాలకు కీలకమైన గేట్‌వే అయిన జోషిమఠ్ పట్టణం కుంగిపోతోంది. ఇవన్నీ కూడా పేలవమైన ప్రణాళికల వల్ల, పైగా హిమాలయ ప్రాంతంలో భౌగోళిక, భౌగోళిక–సాంకేతికమైన సున్నిత పరిస్థితుల పట్ల ఆందోళన కొరవడడం వల్లనే సంభవిస్తున్నాయి. పర్యావరణ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకపోవడం, ప్రాథమికంగా కొండలు, రోడ్లు, పట్టణాలు, యాత్రా స్థలాలు ఎంత మాత్రం భారం మోయగలవనే అంశాలను పట్టించుకోకపోవడం వల్లే ఇవి జరుగుతున్నాయి. పర్యావరణ ప్రభావ మదింపును నిర్వహించే బాధ్యత నుండి తప్పుకోవడానికే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా 900 కిలోమీటర్ల హైవే ప్రాజెక్టును 53 చిన్న చిన్న విభాగాలుగా విభజించిందనే విషయాన్ని ఎవరూ మర్చిపోలేరు. పైగా కూర్పులో అవకతవకలు జరగడంతో ప్రాజెక్టును పరిశీలించేందుకు సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ అభిప్రాయాన్ని కూడా ఎవరూ మర్చిపోలేరు. చివరగా, హైవేని విస్తరించేందుకు సుప్రీంకోర్టు కూడా ఆమోదం ఇచ్చేలా ఒత్తిడి తెచ్చేందుకు జాతీయ భద్రత అనే ట్రంప్ కార్డును కూడా కేంద్రం ఉపయోగించింది. తాజా ఘటన తర్వాత, పశ్చిమ హిమాలయాల్లో చేపట్టిన అన్ని మౌలిక వసతుల ప్రాజెక్టులపైన సమగ్రంగా, స్వతంత్రంగా సమీక్ష జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. అన్ని యాత్రా స్థలాలు, హిల్ స్టేషన్లు, ఆ ప్రాంతంలోని ఇతర పట్టణాల కేరీయింగ్ కెపాసిటీ (భరించే సామర్థ్యం)ని కూడా సమీక్షించాల్సిన అవసరముంది. అన్ని నిర్మాణ పనులకు తగిన సాంకేతిక కోడ్‌లను అభివృద్ధి పరచాలి. ఈ నియమ నిబంధనలన్నీ సక్రమంగా అమలవుతున్నాయా లేదా అని పర్యవేక్షించేందుకు, వాటి అమలు జరిగేలా చూసేందుకు సమర్ధవంతమైన యంత్రాంగాలను ఏర్పాటు చేయాల్సి వుంది. ఇటువంటి చర్యలు తీసుకోకపోతే, నిర్దేశించబడిన ఈ ప్రాంత అభివృద్ధి పెను విపత్తుకు కారణంగా మారిపోయే ప్రమాదముంది.

# ఉపాధిపై నిర్లక్ష్యం..

గ్రామీణ భారతావనికి జీవగర్రగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనునిత్యం కుయుక్తులు పన్నుతూనేవుంది. దేశమంతటా పల్లెసీమల్లో ఈ చట్టం కింద అమలౌవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల తీరుతెన్నులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) 2013 సంవత్సరం తర్వాత ఆడిటింగ్ నిర్వహించింది లేదని మీడియాలో కథనాలు రావడం ఆందోళన కలిగిస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉపాధి చట్టానికి ఉరితాళ్లు పేనుతూ వస్తున్న మోడీ సర్కార్ బడ్జెట్‌లో కోతలు విధించడం, యాంత్రీకరణ పెంచడం, కాంట్రాక్టీకరణకు పచ్చజెండా ఊపడం వంటి అనేక కుట్రలకు తెరలేపింది. దీంతో బిజెపి ఏలుబడిలో ఉపాధి పనుల్లోనూ అవినీతి ఆక్టోపస్‌లా విస్తరిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అంటే డబుల్ ఇంజిన్ సర్కార్లున్నచోట ఈ అవినీతి జాఢ్యం మరింతగా వేళ్లూనుకుంటోంది. గ్రామీణ ఉపాధిపై కాగ్ గనుక పనితీరు మదింపు (ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్) నిర్వహిస్తే కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలన్నీ వెలుగులోకి వస్తాయి. అందుకే ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్ చేయనీయకుండా అటకెక్కించేశారన్న విమర్శలను కొట్టిపారేయడానికి వీల్లేదు.గ్రామీణ ఉపాధి హామీ పథకంపై చివరిగా 2013లో ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్ జరిగింది. బిజెపి అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్లలో ఒక్కసారి కూడా ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్ జరగ లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆయా రాష్ట్రాల్లో సామాజిక మదింపు (సోషల్ ఆడిటింగ్) నిర్వహిస్తారు. ఈ విషయంలో వందకు వంద శాతం ఆడిటింగ్ నిర్వహించి కేరళ అగ్రస్థానంలో నిలిచింది. కేవలం 6 రాష్ట్రాలు మాత్రమే 50 శాతం, అంతకు మించి ఆడిటింగ్ నిర్వహించాయి. కేంద్ర ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయనందునే గ్రామీణ ఉపాధిపై సామాజిక మదింపు సాధ్యపడలేదన్నది రాష్ట్రాల వాదన. కాగ్ జాతీయ స్థాయిలో నిర్వహించే ఫెర్మార్మెన్స్ ఆడిటింగ్ దీనికి భిన్నమైనది. సాధారణ ఆడిటింగ్ అనేది కేవలం ఈ పథకంలోని లావాదేవీలకు మాత్రమే పరిమితమైనట్టిది. ఫెర్మార్మెన్స్ ఆడిట్ అనేది సమగ్ర మదింపు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు, పథకం అమలులో కేంద్ర విధానపర చర్యలు, వాటి పనితీరు కొలబద్ధగా సమగ్ర మదింపు ఉంటుంది. కేంద్రం సంబంధిత పథకం నిర్వహణలో ఏపాటి పనితీరును కనబర్చిందో ఫెర్మార్మెన్స్ ఆడిట్‌లో తేలితుంది. ఉపాధి పథకానికి గోతులు తవ్వుతున్న మోడీ సర్కార్‌కు సమగ్ర ఆడిటింగ్‌పై శ్రద్ధ ఎందుకుంటుంది? 2016లో మాత్రం రాష్ట్రాలు నిర్వహించిన సామాజిక మదింపు యూనిట్లను సమీక్షించే నిమిత్తం సాధారణ ఆడిట్‌కు కాగ్ ఉపాధి పథకాన్ని ఎంచుకుంది. ఆ మదింపు వివరాలు ఇప్పటికీ బయటకు రాలేదు. మోడీ సర్కార్ ఉపాధి హామీ పథకం పట్ల ఎంతటి కుట్ర సాగిస్తోందో దీనినిబట్టే అర్థమవుతుంది. ఈ ఏడాది వర్షాకాల పార్లమెంటు సమావేశాల సందర్భంగా కాగ్ 12 నివేదికలు సమర్పించింది. వివిధ పథకాల్లో మోడీ సర్కార్ అవినీతి బండారాన్ని, అక్రమాల గుట్టును ఆ నివేదికలు రట్టు చేశాయి. మోడీ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు, ఆయుష్మాన్ భారత్ పథకాల్లోనూ రూ.కోట్ల మేర అవినీతి బాగోతాన్ని బట్టబయల్జేయడంతో కేంద్రాన్ని కాగ్ ఇబ్బందుల్లో నెట్టేసింది. దీంతో ఆగ్రహించిన మోడీ సర్కార్ సదరు ఆడిట్‌లో పాలుపంచుకున్న అధికారులపై బదిలీ వేటు వేసి కక్ష తీర్చుకుంది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకమైన ఉపాధి హామీ పథకానికి చట్టం ప్రకారం పూర్తిస్థాయిలో నిధులు సమకూర్చాల్సిన బాధ్యత కేంద్రానిదే. క్షేత్రస్థాయిలో పనులను రాష్ట్రాలు పర్యవేక్షిస్తాయి. కానీ నిధుల విడుదలలో కేంద్రం అంతులేని నిర్లక్ష్యం చూపుతోంది.



ఉపాధి కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలకు సంబంధించిన నిధులను కూడా ఇవ్వడం లేదు. 18 రాష్ట్రాలకు వేతన బకాయిలు చెల్లించాల్సివుందని గత ఆగస్టులో కేంద్ర ప్రభుత్వమే నిస్సిగ్గుగా పార్లమెంటుకు నివేదించింది. పశ్చిమ బెంగాల్‌కు రూ.2770 కోట్లు, రాజస్థాన్‌కు రూ.979 కోట్లుకు, బీహార్‌కు రూ.669 కోట్లు చొప్పున కేంద్రం నుంచి బకాయిలు రావాల్సివుంది. కానీ మోడీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. కోవిడ్ మహమ్మారి తర్వాత ఉపాధి హామీ పథకంపై ఆధారపడుతున్నవారి సంఖ్య అనేక రాష్ట్రాల్లో గణనీయంగా పెరిగింది. ఉపాధి హామీకి సమాధి కట్టాలని చూస్తున్న బిజెపిని ఇంటికి పంపితేనే గ్రామీణ భారతావనికి ఉపాధి భరోసా !

# బిజెపి పార్టీ అధ్యక్షురాలిని కలిసిన బొందిలి సంక్షేమ సభ్యులు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి.: బొందిలి కులాన్ని ఓబీసీలో చేర్చేదెందుకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు పురందేశ్వరుని బొందిలి కులస్తులు రాష్ట్ర నాయకులు వారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుజన్ సింగ్, శంకర్ సింగ్ కాకినాడ మాట్లాడుతూ బొందిలి కులాన్ని ఓబీసీ లో చేర్చేందుకు భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలు పురందేశ్వరి తో బొందిలి కులస్తులు రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో కేంద్ర పరిధిలో ఉన్న ఓబిసి కేటగిరీలో చేర్చడానికి ఎన్సీబీసీ చైర్మన్ గారికి సిఫార్సు చేయుటకు పురందేశ్వరి గారిని కలవడం జరిగింది. పురందేశ్వరి గారు సానుకూలంగా స్పందించి ఎన్సీబీసీ చైర్మన్ గారితో ఫోన్లో సంప్రదించి బొంధిలో కులాన్ని ఓబీసీ లిస్టులో కలుపుట రికమండేషన్ చేసినారు. ఈ విషయమై తగు సహకారం ఏపీ స్టేట్ బిజెపి తరపున తప్పకుండా చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో బొందిలిసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ సుజన్ సింగ్, యూత్ ప్రెసిడెంట్ బి. శంకర్ సింగ్, జనరల్ సెక్రెటరీ టీ.సాయి భాస్కర్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## గ్రామ స్వరాజ్య స్థాపనకై గ్రామ సచివాలయాలు: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధివత్స వాయి మండలం, మక్కపేట గ్రామం నందు 43 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ సచివాల యాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినే ని ఉదయభాను ప్రారంభించారుఈ సందర్భంగా ఉద యభాను మాట్లాడుతూ గతంలో ఏ పని కావాలన్నా పట్టణంలో ఉన్న ప్రభుత్వ



కార్యాలయాలు చుట్టూ వా రాలు, నెలల తరబడి తిరగాల్సిన దుస్థితి ఉండేదని, కానీ నేడు జగనన్న పాలనలో అలాంటి పరిస్థితికి స చివాలయ వ్యవస్థ ద్వారా చరమగీతం పాడారన్నారు . పట్టణంలో ప్రతి వార్డులలో, ప్రతి గ్రామాలలో వార్డు/గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులను నియమించి ప్రజల ముంగిటికే పాలన ను తీసుకువచ్చారన్నారు. తద్వారా నిజమైన ప్రజా స్వామ్యానికి నిర్వచనాన్ని కల్పించారన్నారు. నేడు మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ విజయవంతం కావడంతో దేశంలోనే అనేక రాష్ట్రాలు తమ రాష్ట్రం లో అమలు చేసే దిశలో ముందుకు వెళ్తున్నారని తెలి పారుసొంతింటి కలలు సహకారం చేసేందుకు నవర త్నాలలో పేదలందరికీ ఇళ్లు లో భాగంగా మక్కపేట గ్రామానికి చెందిన 40 కుటుంబాలకు ఉదయభాను ఇళ్ల పట్టాలను అందజేశారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు దోమాల గంగాధర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



కిర్లంపూడి ప్రజాపాలన ప్రతినిధి. :కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు దోమాల గంగాధర్ జన్మదిన వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు విచ్చేసి దోమాల గంగాధర్ ని శాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకుని కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,జడ్పీటీసీలు తోట గాంధీ,దాసరి శ్రీరంగ రమేష్ సొసైటీ చైర్మన్లు చదలవాడ బాబీ,పాము సూరిబాబు,ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు,వైయస్సార్సీపీ నాయకులు ఇళ్ల అప్పారావు కాపు,నంది వెంకన్నబాబు,కంచె లక్ష్మణదొర,రాపేటి ప్రసాద్,బండారు ప్రసాద్,బుద్ధ సూరిబాబు,ఆళ్ల బాబులు,యల్లపు శివ,సిగటాపు కృష్ణారావు,ఆడారి గంగబాబు,పీలా సుబ్రహ్మణ్యం జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.అలాగే వేలంక గ్రామ నాయకులు నీలగిరి చిట్టిబాబు,దోమాల కృష్ణ జడ్జి,అడబాల శ్రీను,గుత్తుర్తి రమణ,చిట్టినీడి శివ,దేవర దావీదు,గండే రమణ,ఎరికిరెడ్డి దొరబాబులతో పాటు పలువురు విచ్చేసి గజమాలతో సత్కరించి భారీ కేకులు కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.తమ అభిమాన నాయకుడు పుట్టినరోజుని పురస్కరించుకుని కార్యకర్తలు వేలంక స్కూల్లో విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు ఇవ్వడంతో పాటు పలు సేవాకార్యక్రమాలు చేశారు.

## వైఎన్ లో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

నరసాపురం, డిసెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) : జాతీయ కాలుష్య నియంత్రణ దినం సందర్భంగా శనివారం స్థానిక వైఎన్ కళాశాల సామాజిక సేవావిభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ డిసెంబర్ 2 1984న భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని నేషనల్ హెల్త్ పోర్టల్




ఆఫ్ ఇండియా ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 7 మిలియన్ల మంది వాయుకాలుష్యం కారణంగా మరణిస్తున్నారని తెలిపారు. కలుషిత నీరు, భూమి, గాలి కారణంగా సంభవించే మరణాల పట్ల అవగాహన కల్పించడం దీనిని జరుపుకుంటున్నామని కాలుష్యం కారణంగా మానవ సమాజం అనేక రోగాల బారిన పడుతున్నారని వాతావరణంలో కూడా అనేక మార్పులు రావడం మనం చూస్తున్నామని దీనిని అరికట్టకపోతే మన తరువాత తరాలవారు చాలా ఇబ్బందులు పడతారని కావున మనమందరం ఇంటికొక్క మొక్కను పెంచి పర్యావరణ కాలుష్య నివారణకు పాటుపడాలని అన్నారు. తగ్గించగలమని' అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం మాట్లాడుతూ కాలుష్య నియంత్రణలో బాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని మోటారు వాహనాల వాడకం తగ్గించాలని దీనికి యువత తమ వంతు భాధ్యతగా తీసుకుని చేసినట్లయితే కాలుష్యాన్ని తగ్గించి భావితరాల వారికి ప్రాణదానం చేసిన వారవుతారని అన్నారు. కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, మాట్లాడుతూ.నీరు, గాలి, నేల శబ్దం వంటి వివిధ కాలుష్యాలను కలిగించే పరిశ్రమలపై ప్రజలకు అవగాహన కల్పించడం, పర్యావరణం మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలను తెలుసుకుని క్లోరో ఫ్లోరో కర్బనాల వాడకం తగ్గించాలని.అన్నారు. ఈ కార్య క్రమంలో బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల కళ్యాణ్, సామాజిక సేవా విభాగపు సమన్వయకర్త భీమడోలు ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ యాకోబు, వంశీ, చిన వీరా స్వామి, చింత సోమేశ్వరి, యర్రంశెట్టి వే%శీ%కటేశ్వరరావు, పుప్పాల వీరాస్వామి, చీర్ల రవి, ఆలీషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులకు, ప్రజాప్రతినిధులకు 15 రోజులు సమయం ఇచ్చిన ఎంపీపీ

### ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే లబ్ధిదారులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేస్తా





గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 2: వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 31 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చిన ముఖ్యమంత్రి జగనన్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే మండల కేంద్రమైన గోకవరంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకు ఆలసత్వం వహిస్తున్నారు అర్థం కావడం లేదని అధికార పార్టీ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎంపీపీ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలో సుమారు 1400 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి జగనన్న ప్రభుత్వం ముందుకు వచ్చినప్పటికీ కేవలం 600 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి మిగిలిన 800 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఇదే విషయంపై గత రెండు సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గోకవరంలోని పలువురు లబ్ధిదారులు ఇళ్ల స్థలాల కోసం నిలదీయడం జరిగింద న్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి 15 రోజుల్లోగా 800 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని లేని పక్షంలో లబ్ధిదారులతో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేయడం జరుగుతుందని ఎంపీపీ తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధిలోని తంటి కొండకు వెళ్లే రహదారిలో సుమారు 600 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన అధికారులు అదే ప్రాంతంలో మిగిలిన 800 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కోళ్లు ఫారం సాకులు చెప్పడం ఎంతవరకు న్యాయం అని ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు ప్రశ్నించారు. గతంలో జాయింట్ కలెక్టర్ శ్రీధర్ దృష్టికి ఇళ్ల స్థలాల విషయం తీసుకువెళ్లడంతో స్పందించి ఏరియల్ సర్వే, దోను సర్వే లు చేయించి ఈ ప్రాంత మంతా మేరక ప్రాంతం ఇళ్ల స్థలా లకు బాగుంటుందని చెప్పడంతో ఆ సమీప ప్రాంత రైతులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి జగనన్న కాలనీకి తమ భూములు 20 లక్షల కే అందజేస్తామని చెప్పారని ఎంపీపీ సుంక శ్రీవల్లి వీరబాబు తెలిపారు. ఇదే విషయం పై ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు అప్పట్లో సానుకూలంగా స్పందించారు అన్నారు. ప్రస్తుత జాయింట్ కలెక్టర్ ఆ ప్రాంతంలో కోళ్ల ఫారం ఉందని ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అభ్యంతరం వ్యక్తం చేయడం జరిగిందని ఇప్పటికే ఆ ప్రాంతంలో 600 మందికి ఇల్లు నిర్మించుకుని నివాసాలు ఉంటున్నారని, మిగిలిన 800 లబ్ధిదారులు కూడా ఆ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇస్తే తాము ఇల్లు నిర్మించుకుంటామని బహిర్గతంగానే చెబుతున్నప్పటికీ ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు ఎందుకు ఆలసత్వం వహిస్తున్నారో లబ్ధిదారులకు తెలియజేయాలని శ్రీవల్లి వీరబాబు డిమాండ్ చేశారు.కృష్ణున్నిపాలెం వెళ్లాం గోకవరంలోనే ఉంటాంఅధికారులు ప్రజా ప్రతినిధులు మధ్య సమన్వయ లోపం లోపించిందా లేక ఇరువురు సంయుక్తంగా లబ్ధిదారులతో లబ్ధిదారులు కు ఇళ్ల స్థలాలు సొంత ఊరు గోకవరంలోనే ఇవ్వాలి కోరుతున్నారు పక్క పంచాయతీ కృష్ణున్నిపాలెంలో మాకు స్థలాలు వద్దు అని ఆవేదన 10 ఎకరాల భూమిని జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ సమక్షంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా కొంతమందికి 50,70 , 80 సెంట్లు చొప్పున పంపిణీ చేయడం జరిగిందని అలా కాకుండా పేదలకు సెంటున్నరా చొప్పున ఇళ్ల స్థలాలుగా ఇస్తే ఆ ప్రాంతమంతా జగనన్న కాలనీగా మారుతుందని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు.అధికార పార్టీ బీసీ ఎంపీపీ అంటే అంత చులకన అని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ తాము పోరాటం చేస్తుంటే కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. గోకవరంలోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కోసం రెండు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించలేదని ప్రస్తుత ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు. ఇప్పటికే అధికారులకు ప్రజాప్రతితులకు 15 రోజులు సమయం ఇవ్వడం జరిగిందని అప్పటికి ఇవ్వని పక్షంలో లబ్ధిదారులు రైతులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేస్తామని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు.



















## శ్రీరాజరాజేశ్వరి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మండ లంలోని కూడలి దాములూరులో నూతనంగా నిర్మిం చనున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నిర్మా ణానికి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శనివారం భూమి పూజ నిర్వహించా రు. అనంతరం కూడలి శ్రీ సంగమేశ్వర స్వామిని ద ర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవాలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైయస్ జగ న్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తె లిపారు. సిజిఎఫ్ (కామన్ గుడ్ ఫండ్ నిధులు) రూ .62 లక్షలు మరియు భక్తుల విరాళాలు రూ. 31 లక్షలు కలిపి మొత్తం రూ. 92 లక్షలతో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఏమా త్రం ఆదాయం లేని ఆలయాల శిథిలావస్థకు చేరితే జీ ర్ణోద్దారణకు కూడా జగనన్న ప్రభుత్వం నిధులు కేటా యిస్తుందని, ధూప దీప నైవేద్యాలకు కూడా ప్రత్యేకం గా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనం తరం ఆలయ చైర్మన్ జడ్పిటిసి గాదెల వెంకటేశ్వరరావు (బాబు) ఎమ్మెల్సీ ని శాలువాతోసత్కరించారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఎంపిటిసి చెరుకూరి జయరాజ్‌ను అభినందించిన ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:జగ్గంపేట మండలం రామవరం గ్రామం చెందిన అడబాల పార్వతి గారు రాజమహేంద్రవరం హాస్పటల్ లో చికిత్స నిమత్తం అర్జెంట్ గా బ్లెడ్ అవసరం రావటం తో జగ్గంపేట ఎంపిటిసి జయరాజ్ గారిని బ్లడ్ ఇవ్వమనీ అడగటం జరిగింది,ఆయన వెంటనే స్పందించి నేను ఇస్తాను అని రాజమండ్రి వెళ్లి బ్లడ్ ఇవ్వడం జరిగింది, ఆయన సేవను మెచ్చుకుంటూ ఒమ్మి రఘురామ్ గారు అభినందించి ఆయన వెంటనే స్పందించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాం

# బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ వాసులకు మౌలిక వసతులు కల్పించాలి

**భగత్ సింగ్ నగర్ వాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి...**
**ఘనంగ సిపిఐ ఆధ్వర్యంలోభగత్ సింగ్ నగర్ 9వ వార్షికోత్సవాలు....**
**ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర..**



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: బద్వేల్ పట్టణంలో భగత్ సింగ్ నగర్ ఎర్రజెండా నాయకత్వంలో భూ పోరాటం చేసిదాదాపు 8 సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నరని బద్వేల్ పట్టణం లో ఇల్లు లేని నిరుపేదలు 2016 డిసెంబర్ రెండో తేదీన భూ పోరాటం చేశారని కాలనీ ఏర్పడే దాదాపు దశాబ్ద కాలం అవుతున్నప్పటికీఅధికారులు వారికి మౌలిక వసతులు కల్పించడం లేదని పేదలు నివాసం ఉన్నచోట అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని జిల్లా కార్యదర్శి విమర్శించారు శనివారం సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల బైపాస్ రోడ్డులోని భగత్ సింగ్ నగర్ నందు ముందుగా జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవాడు రెండు సెంట్లు ఇంటి స్థలం అడిగితే లేదని చెప్పే రెవిన్యూ అధికారులుఉన్న భూకబ్జాదారులకు కొమ్ముకాస్తూ పేదలను విస్మరించడం సరైనది కాదని ఎనిమిది సంవత్సరాలుగా ఎందుకు వానకు తడుస్తూ పాముల మధ్య తేల మధ్య నివాసం ఉంటున్న పేదలపై వివక్ష చూపకుండా మౌలిక సౌకర్యాలతో పాటు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు బద్వేల్ పట్టణం బాగా అభివృద్ధి చెందిందని చెబుతున్న వారికి ఈ పేదలు దౌర్భాగ పరిస్థితి ఈ అధికారులకు పాలకవర్గానికి కనబడలేదా అని ఆయన అన్నారు ఇప్పటికైనా పాలకవర్గం అధికార వర్గం పేదల పైన కనికరం చూపి వారికి ఇంటి నెంబర్లు మౌలిక వసతులు తో పార్టీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, కే సి బాదుల్లా ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి పెదుళ్ళపల్లి బాలు ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు జిల్ నరసింహ. పెంచలయ్య. విజయమ్మ. నాగేష్. సంజీవ్ ఇమ్మానుయేల్ పట్టణ నాయకులు మునిరత్నం రవణ సలోమి, సుబ్బారెడ్డి ఏసన్న నవనీతమ్మ, ఓబులమ్మ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని తొలగించండి

**మాచర్ల టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి**



కారంపూడి...డిసెంబర్02...ప్రజాపాలన... ప్రతినిధి : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 2,3 వ తేదీలలో జరుగుచున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కారంపూడి మండల తహశీల్దార్ కార్యాలయం లో మండలం లోని అన్ని బూత్ లకు సంబంధించి చనిపోయిన,డబుల్ ఎంట్రీ,శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మ రెడ్డి తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ కు అందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అని కోరారు. ఈ సంధర్భంగా గత 10 సంవత్సరాలుగా మరణించిన వారి ఓట్లు తొలగించ కుండా వుండటం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని చెప్పారు. ఎన్నికల కమిషన్ జనాభా ను బట్టి ఓట్ల శాతం నిర్ణయించడం తో చనిపోయిన,డబుల్ ఎంట్రీ ఓట్లు తొలగించి కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి అవకాశం కల్పించాలి అని కోరడం జరిగింది. అదేవిధంగా చాలా మందికి వేర్వేరు బూత్ లలో రెండు చోట్ల ఓట్లు వున్నాయి అని వాటి వివరాలు కూడా అందించి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ప్రజాస్వామ్యం లో ఓటు చాలా విలువైనది కనుక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలి అని కోరడం జరిగింది. తహశీల్దార్ స్పందిస్తూ మీరు ఇచ్చిన వివరాలు మా దగార ఉన్న డేటా ను పరిశీలించి బీ ఎల్ ఓ లతో విచారణ జరిపి కచ్చితంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,సీనియర్ నాయకులు పంగులూరు అంజయ్య,మాజీ ఉప ఎంపీపీ పంగులూరు పుల్లయ్య,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,చప్పిడి రాము,క్లస్టర్ ఇంఛార్జి లు చిరుమామిల్ల శ్రీనివాసరావు,కొదాటి ప్రభాకర్,పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ,తండా మస్తాన్ జాని ,తుపాకుల రత్తయ్య,యూనిట్ ఇంఛార్జి లు కర్నాటి మహేష్,మంచి సైదులు,చంటి,మీరా వలి, బూత్ కన్వీనర్లు వెంకటేష్,బాలూ నాయక్,హరికృష్ణ,యేసు బాబు,దుర్గారావు,బత్తుల హరి,గుడిపాటి పున్నయ్య,జాని బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆవేదన దీక్షకు సిద్ధమవుతున్న విద్యాశాఖ ఒప్పంద ఉద్యోగులు



కారంపూడి... డిసెంబర్02...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని శనివారం విద్యాశాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సర్వ శిక్ష అభియాన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన ఆవేదన దీక్ష మరియు డిసెంబర్ 11వ తారీఖున చలో విజయవాడ కార్యక్రమాలు చేపడతామని మరియు ఉద్యోగ భద్రత (మినిమం టైం స్కిల్) ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది ఎంఆర్సి సిబ్బంది సిఆర్పిలు, ఐ ఈ ఆర్ టి ఎస్, పిటిఐలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో హెూమ్ నందు ఒరిన్షన్ ట్రైనింగ్ కార్యక్రమం



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిది: బద్వేల్ పట్టణంలోని స్థానిక ఎన్జీవో హెూమ్ నందు ఒరిన్షన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికిఅన్ని మండలాల ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యాధి నివారణ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మల్లేష్ మెడికల్ ఆఫీసర్లు విచ్చేసి అనంతరం మాట్లాడుతూ వ్యాధి నివారణ టీకాలపై అవగాహన కల్పించడం, గర్భవతులకు చిన్న పిల్లలకు 11 రకాల వ్యాక్షన్ల ద్వారా పోలియో ధనవృత్తం క్షయ వ్యాధి రాకుండా వారించడానికి వ్యాక్సిన్ వేయాలని వారికి తెలిపారు ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తూ వ్యాక్సిన్లు వేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని తెలిపారు వ్యాధి నివారణ టీకాలు ఇప్పిద్దాం చిన్న పిల్లలకు వ్యాధులు రాకుండా కాపాడుదామని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ హబీబ్ బేగం, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, శరత్చంద్ర మునిరెడ్డి మెడికల్ ఆఫీసర్లు, జిల్లా కమ్యూనిటీ ఆఫీసర్ వెంగయ్యహెల్త్ ఎడ్యుకేషన్ గౌస్ భాషా తదుపరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత ఉద్యమ యోజన క్లీనింగ్ యంత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని పురపాలక సంఘ కార్యాలయంలో జిల్లా స్వచ్ఛ త ఉద్యమి యోజన కింద స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన 3 మురుగు శుద్ధి వాహనాలనుశా సనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శని వారం ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మురుగునీరు, చెత్త నిర్మూలనకు మురుగు శుద్ధి వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. స్వచ్ఛత ఉద్యమ యువజన లో భాగంగా ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి ఆర్థిక సహాయంతో రాష్ట్ర షెడ్యూల్ కులాల ఆర్థిక సంస్థ ఈ వాహనాలను లబ్ధిదారులకు కేటాయించిందని, 3 వేల లీటర్ల కెపాసి టీ కలిగిన వాహనాలను అందుబాటులోకి తీసుకువ చ్చారని చెప్పారు. ఒక్కో వాహనం విలువరూ. 31.67 లక్షలు కాగా ఇందులో సబ్సిడీ కింద రూ. 15.06 లక్ష లుఎన్ ఎస్ కె ఎఫ్ డి సి, రుణం కింద రూ. 16.61 ల క్షలు మంజూరు చేశారన్నారు. ఒక్కొక్క వాహనానికి ఐదుగురు లబ్ధిదారులు ఉంటారని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, కౌన్సిల్ మరియు కోఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయిలో రాణించాలి: ఆర్.డి.ఓ ఆకులు.వెంకటరమణ



ప్రజాపాలన ప్రతినిధి బద్వేల్: స్థానిక అట్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఈ విద్యాసంవత్సరం లో రాష్ట్ర స్థాయిక్రీడలకు ఐదు మంది క్రీడాకారులు పాల్గొన్నారు మరికొన్ని క్రీడలలో పాల్గొనాల్సి వుంది. బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆకులు.వెంకటరమణ విద్యార్థులను అభినందించి దేశానికి ప్రాతినిధ్యం వహించేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్వర్థ రెడ్డి,విద్యాధర్ వ్యాయామ ఉ పాధ్యాయులు రమేష్ యాదవ్ లు పాల్గొన్నారు. లిబద్వేలు కు త్వరలోనే స్టేడియంలి. ఏడు మండలాలకు అందుబాటులో బద్వేలు పట్టణంలో మున్సిపల్ స్టేడియం స్థలము నిర్ణయము జరిగినదని వీలైనంత త్వరలో స్టేడియం ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 136వ వార్షికోత్సవం



కలసపాడు ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం లోని కలసపాడు మండల కేంద్రం నడిబొడ్డున 136 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయబడిన దైవ దర్శన పుణ్యక్షేత్రంగా వెలసిన లిపరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయం. మనస్సు ను హత్తుకొని ప్రశాంతమైన వాతావరణం, ప్రక్కన ప్రవహించే ఎగువ సగిలేరునది. నూతనంగా నిర్మించిన తెలుగుగంగ కాలువ'అక్విడేట్'సందర్శకులను యిట్టే ఆకట్టుకొనే పురాతన ఇటుక కట్టడం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత. ప్రతి మానవుడు దేవుణ్ణి భక్తి భావాలతో ఆరాధించే ఈ స్థలాన్నే దేవాలయం అంటారు. ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతానికి తలమాణికమని పేరుగాంచిన ఈ దేవాలయం లో ప్రతి సంవత్సరము డిసెంబర్ నెల 2, 3తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరునాళ్ళు జరుగుతుంది. ఈ ప్రతిష్ట పండుగకు భక్తులు, గురువులు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ విశిష్ట ఆలయంలో జరుగుతున్న దైవప్రార్థనలు, దైవవర్తమానం లను అందించేందుకు,ఆంధ్రప్రదేశ్, లోని నంద్యాల డయాసిస్ బిషప్ కమిషరీ రైట్ రె వరెండ్ డాక్టర్ పి ఐజాక్ వరప్రసాద్ బిషప్ గారి ఆశీస్సులతో ఈ ఏడాది 136 వ వార్షకోత్సవము ప్రతిస్టాత్మకంగా నిర్వహించడం కోసం, దేవాలయం పాస్టరేట్ కమిటీ,సంఘం పెద్దలు, కన్వీనర్లు,ఆర్డర్ ఇన్ మన్ యూత్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో గత నెలరోజుల గా చర్చి ప్రాంగణం నందు అన్ని ఏర్పాట్లను చేపట్టడం చూపరులకు ఆకర్షనీయంగా ఆహ్లాదకరంగా ఉండటం విశేషం. కలసపాడు టౌన్ లో విరాజిల్లు తున్న ఈ విశిష్టాలయం అన్ని వర్గాల వారికీ ఆత్మీయ సంతృప్తి ని అనుగ్రహించాలని, భక్తులకు మోక్ష సంప్రాప్తిని కలిగించాలని, రాబోయే కాలంలో ఎందరికో మరేందరికో సత్యమార్గాన్ని చూపించే స్వర్ణాలయం గా, పేరు పొందాలని యేసుక్రీస్తు దీవెనలు కీర్తి ప్రతిష్టలు మారేంతగానో దశదిశలా వ్యాపించాలి. పవిత్రపుణ్యక్షేత్రంగా వెలసిల్లాలని దేవుని పరిశుద్ధ నామములో మిమ్ములను ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తుంది. ఈ దేవాలయం. సందర్శకులకు గమనిక: బస్సు సౌకర్యం: కడప నుండి 99 కిలోమీటర్లు పోరుమామిళ్ల నుండి గిద్దలూరు, మైదుకూరు నుండి గిద్దలూరు, బద్వేలు నుండి గిద్దలూరు. గిద్దలూరు నుండి పోరుమామిళ్ల వైపు వెళ్లే బస్సులను ఎక్కితే కలసపాడు కు చేరుకోవచ్చు. రైలు మార్గం: గుంటూరు నుండి గిద్దలూరు స్టేషన్ లో దిగి పోరుమామిళ్ల వైపు వెళ్ళు వాహనములలో కలసపాడు కు చేరుకోగలరు. ప్రతి ఒక్కరిని ప్రేమతో ఆహ్వానిస్తున్నాము. అందరూ పాల్గొని దైవకృపలో ఆత్మీయ మేలులు పొందాలని కోరుకుంటూ ప్రేమతో ఆహ్వానిస్తున్నామని చర్చి పాస్టర్ రెవ పి ఏ వర ప్రసాద్ రావు,రెవరెండ్ సంజయ్ మధు, రెవరెండ్ గాబ్రియేల్ మరియు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమ వివరములు 2వ తేది శనివారం సాయంత్రం ఐదు గంటలకు అతిధుల ఆహ్వానం మరియు చెక్కభజన సుదర్శన్ బృందం తో ఊరేగింపు సాయంత్రం 6:00 గంటల క్రైస్తవ సంగీత విభావరి రాత్రి 7 గంటలకు సండే స్కూల్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమం రాత్రి 8:30 గంటలకు దీపారాధన రాత్రి 9:30 గంటలకు కానుకల సమర్పణ అతిధుల సన్మాన కార్యక్రమం రాత్రి 10:30 గంటలకు గుడివే సుదర్శన్ గారి చెక్కభజన రాత్రి 11:30 గంటలకు కీ.శే గుమ్మడి జయరాజు గారి కుమారుడు శ్రీ గుమ్మడి జీవన్ కుమార్ విజయవాడ వారిచే దావీదు విజయ గొప్ప క్రైస్తవ నాటకం కలదు. భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మైదుకూరు డి.ఎస్.పి మురళి గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, కలసపాడు ఎస్.ఐ. నాగ మురళి ఆధ్వర్యం లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అందరు పాల్గొని దైవకృపలో ఆత్మీయ మేలులు పొందాలని కోరుకుంటూ ప్రేమతో ఆహ్వానిస్తున్నామని చర్చి పాస్టర్ రెవరెండ్.డా.పి.ఏ. వరప్రసాద్ మరియు కమిటీ సభ్యులు తెలిపారు.

## జాతీయ ఖో -ఖో పోటీలకు కారంపూడి బ్రహ్మనాయుడు స్కూల్ విద్యార్థి ఎంపిక



కారంపూడి... డిసెంబర్02...ప్రజాపాలన... ప్రతినిధి :స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత నెల నవంబర్ లో చిత్తూర్ జిల్లా లోని బంగారుపాలెం లో జరిగిన అండర్ -14 ఖో -ఖో బాలుర విభాగంలో కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి రెయిన్ పాల్ జాతీయ స్థాయి ఖో -ఖో పోటీలకు ఎంపిక అయ్యాడు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు. రెయిన్ పాల్ ఈ నెల 4 వ వారం నుండీ ఝూర?ండ్ రాష్ట్రం లోని రాంచీ లో జరుగు జాతీయ స్థాయి ఖో - ఖో పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ప్రాతినిదధ్యం వహిస్తాడు అని పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు , స్వర్ణరాజు లు తెలియజేసారు.పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోపి , ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు,అభినందనలు తెలియజేశారు.

# ఏపీలో పోలీసుల పల్లెనిద్ర..

విజయవాడ, డిసెంబర్ 2, :ఆంధ్రప్రదేశ్ లో మరో ఆరు నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో అసాంఘిక శక్తుల ఆట కట్టించడానికి పోలీసు శాఖ ను సిద్ధం చేస్తోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. రాష్ట్రంలో శాంతిభద్రతల పర్యరక్షణపై దృష్టి పెట్టి... పోలీసు అధికారుల పల్లె నిద్ర పేరుతో కొత్త కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమం తో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా నిఘా పెంచుతోంది జగన్ సర్కార్.పల్లె నిద్ర.. ఇప్పటి వరకు రాజకీయ నాయకులు చేయడం మాత్రమే చూశాం. గ్రామాల్లో సమస్యలను తెలుసుకునేందుకు... గ్రామస్తులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు పొలిటికల్ లీడర్లు పల్లె నిద్ర కార్యక్రమం చేపడూ ఉంటారు. కానీ ఎప్పుడైనా పోలీసులు పల్లె నిద్ర అనే కార్యక్రమం చేశారా..? ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పోలీసులు



ఈ కార్యక్రమం చేపడుతున్నారు. పల్లెనిద్ర కార్యక్రమంలో... సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెంచడం.. శాంతి భద్రతలను పరిరక్షించడమే పనిగా పెట్టుకుంటున్నారు.ఆంధ్రప్రదేశ్ పోలీసులు చేపడుతున్న ఈ పల్లె నిద్ర కార్యక్రమంలో... ఎస్పై స్థాయి నుంచి ఉన్నతాధికారి వరకు రోజుకో పల్లెలో గ్రామ సభ నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు ఆ గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యను తెలుసుకుంటారు. ఆయా గ్రామాల్లో అసాంఘిక శక్తులు ఉంటే గుర్తిస్తారు. వారికి కౌన్సిలింగ్ ఇస్తారు. అంతేకాదు.. గ్రామాల వారీగా డేటా సేకరించి... ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు. దీని వల్ల.. పోలీసులు, ప్రజల మధ్య ఉన్న సమన్వయం ఏర్పడుతుందని చెప్తున్నారు. పల్లె నిద్ర కార్యక్రమం కోసం ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ సిద్ధమవుతోంది. ఇందుకు చిత్తూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకున్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పల్లె నిద్ర కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. పోలీసు స్టేషన్ల వారీగా పల్లె నిద్రకు గ్రామాలను గుర్తిస్తారు. ఆ లిస్ట్ ఆధారంగా... ఆయా గ్రామాల్లో ఎస్పీ, అదనపు ఎస్పీ స్థాయి అధికారులు పల్లె నిద్ర చేపడతారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల కదలికలను పసిగడతారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరిస్తారు. దీంతో పాటు జైలు నుంచి విడుదలై వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా పెడతారు పోలీసులు. గ్రామంలోని స్థానికేతరుల కదలికలపై కూడా నిఘా ఉంచుతారు. రాత్రికి ఆ గ్రామంలోనే నిద్రిస్తారు పోలీసులు అధికారులు. ఈ పల్లె నిద్ర కార్యక్రమం చిత్తూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌గా మొదలుకాబోతోంది. చిత్తూరు జిల్లాలో మొత్తం 11వందల 69 గ్రామాలు ఉన్నాయి. వాటిలో 597 సమస్యాత్మక గ్రామాలు. చిత్తూరులో 48, జీడీ నెల్లూరులో 75, పూతలపట్టులో 74, పుంగనూరులో 123, పలమనేరులో 132, కుప్పంలో 76, నగరిలో 76 సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయి. వీటిలో వారానికి రెండు గ్రామాల చొప్పున పల్లె నిద్ర నిర్వహించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా... గ్రామాల వారిగా పోలీసులు సేకరించిన సమాచారాన్ని ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరుస్తున్నారు. ఇలా పోలీసులు సేకరించిన డేటా.. స్థానిక పోలీసు స్టేషన్ నుంచి జిల్లా, ఎస్పీ కార్యాలయం వరకు అందుబాటులో ఉంచుతారు. ఆ డేటా ప్రకారం... ఎక్కడెక్కడ శాంతిభద్రతల సమస్యలు ఉన్నాయి... వారిని ఎలా పరిష్కరించాలి అనే దానిపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసుకున్నారు. ఏదైనా సమస్య తలెత్తినా... ఏదైనా సంఘటన జరిగినా వెంటనే స్పందించి చర్యలు తీసుకునేలా కార్యచరణకు సిద్ధమవుతున్నారు ఏపీ పోలీసులు.

## విశాఖలో పెరుగుతున్న సిక్ ఇండస్ట్రీస్

విశాఖపట్టణం, డిసెంబర్ 2, :ఎంఎస్ఎంఇల ఎగుమతులు ఏటికేడాది పడిపోతున్నాయి. మన రాష్ట్రంలో విశాఖపట్నంలో నెలకొన్న పరిస్థితులే దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఇల దుస్థితికి ఉదాహరణ. ఒకప్పుడు విశాఖకు ఖ్యాతి తెచ్చిన ఆటోనగర్ ఇప్పుడు వెలవెలలాడుతోంది. 30 ఏళ్ల క్రితం 1,200 ఎకరాల్లో 800 పరిశ్రమలతో స్థాపితమైన గాజువాక, పెదగంట్యాడ, ఆటో నగర్‌లో చిన్న పరిశ్రమలు క్రమంగా రెండు వేల యూనిట్ల వరకూ పెరిగాయి. తాజాగా వీటిలో 200 వరకూ మూతపడి సరుకు గొడౌన్లుగా మారిపోయాయి. దీంతో ఇండిస్ట్రీపై ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడిన సుమారు 40 వేల మంది కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి నెలా రూ.800 కోట్లు టర్నోవర్ ఉండే ఆటో నగర్ ఇండిస్ట్రీలో పరిశ్రమల మూతతో రూ.400 కోట్లకు పడిపోయింది. అప్పారెల్ (దుస్తుల తయారీ) పరిశ్రమలు 30కి 25 పూర్తిగా మూతపడడంతో దీంట్లో పనిచేసే మహిళా కార్మికులు ఆరు వేల మంది వేర్వేరు చోట్లకు తరలిపోయారు. ఆటో నగర్‌లోని డి, బి బ్లాక్‌లో 90 శాతం ఇలా మూతపడ్డాయి. దేశంలో చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం కరువవుతోంది. దేశంలో ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయం శరాఘాతంగా మారింది. ఐరన్ ఓర్ ప్లాంట్‌కు అందకపోవడం, మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌ల్లో ఒకదాన్ని పూర్తిగా, మరోదాన్ని పాక్షికంగా మూసేయడంతో ఆటో నగర్ ఇండిస్ట్రీలో పరిశ్రమలకూ పనిలేకుండా పోయింది. వేల సంఖ్యలోకార్మికులకు ఉపాధి అనిశ్చితిలో పడింది. విశాఖ ఆర్థిక వ్యవస్థకు 30 శాతం ఆధారమైన స్టీల్‌ప్లాంట్‌పై నీలినీడలతో ఎంఎస్ఎంఇ పరికరాల సరఫరాతో జరగాల్సిన ఉత్పత్తుల ఎగుమతులు 15 శాతం పడిపోయాయని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి.ఒకవైపు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయం, మరోవైపు ఆర్థిక మాంద్య పరిస్థితులు, గతంలో నోట్ల రద్దు, జిఎస్‌టి భారం, కోవిడ్-19 పరిస్థితుల దుష్ప్ర భావాలు ఆటో నగర్ ఇండిస్ట్రీస్‌పై పడ్డాయి. ప్రభుత్వాల సాయం లేకపోవడంతో కోలుకోలేని దెబ్బ తగిలింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏటా రావాల్సిన రూ.15 కోట్ల మేర ఇన్సెంటివ్స్ మూడేళ్లుగా ఆగిపోయాయి. -ఎ.కృష్ణబాలాజీ, ఆలిండియా స్మాల్ స్కేల్ ఇండిస్ట్రీస్ ఎపి కో-ఆర్డినేటర్ (నేషనల్ వర్కింగ్ కమిటీ మెంబర్, లఘు ఉద్యోగ్ భారతి)15 రోజులు మాత్రమే ఆటో నగర్‌లో పని లభిస్తోంది. నడుస్తున్న పరిశ్రమల చుట్టూ పనికోసం తిరగాల్సి వస్తోంది. పరిశ్రమలన్నీ వరస కట్టి మూతపడుతుండడంతో పనుల కోసం నాలాంటి కార్మికులంతా వెతుక్కోవాల్సి వస్తోంది. పాలకులు పట్టించుకోవడం లేదు. -ఎం.అప్పలనాయుడు, ఎలక్ట్రికల్ పేనల్ బోర్డు స్కిల్ వర్కర్, ఆటో నగర్ఆటో నగర్ ఇండిస్టియల్ ఎస్టేట్‌లో సుమారు 35 పరిశ్రమల వరకూ సిక్ అయి మూతపడ్డాయన్న వివరాలు మా దృష్టికి వచ్చాయి. టెక్నాలజీకి తగ్గట్టుగా అప్‌గ్రేడ్ కావాలి. అవసరాలు, డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. నిలదొక్కుకోవడానికి ప్యాకేజీలు ఇచ్చినా ఏం లాభమూ ఉండదు. -సిహెచ్.గణపతి, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్.

# వైసీపీలో ఆమంచి చిచ్చు..



ఒంగోలు, డిసెంబర్ 2, :గత ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీ అభ్యర్థిగా చీరాల నుంచి బరిలో దిగారు. అప్పటివరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న ఆమంచి వైసిపి గూటికి చేరి టికెట్ దక్కించుకున్నారు. దీంతో కృష్ణమోహన్ను ఎలాగైనా దెబ్బ కొట్టాలని చంద్రబాబు భావించారు.గత ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీ అభ్యర్థిగా చీరాల నుంచి బరిలో దిగారు. అప్పటివరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న ఆమంచి వైసిపి గూటికి చేరి టికెట్ దక్కించుకున్నారు. దీంతో కృష్ణమోహన్ను ఎలాగైనా దెబ్బ కొట్టాలని చంద్రబాబు భావించారు. అనూహ్యంగా చివరి నిమిషంలో కరణం బలరాం రంగంలోకి దించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం వీచినా.. చీరాలలో మాత్రం టిడిపి అభ్యర్థి కరణం బలరాం గెలుపొందారు. అయితే ఎన్నికల అనంతరం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కరణం బలరాం వైసీపీలోకి వచ్చారు. ఇది ఆమంచి కృష్ణమోహన్ కు మింగుడు పడలేదు. రెండు వర్గాల మధ్య గొడవలు, వివాదాలు నడిచాయి. దీంతో సీఎం జగన్ స్పందించాల్సి వచ్చింది. ఆమంచి కృష్ణమోహన్ ను పర్చూరుకు పంపించడంతో కొంతవరకు వివాదాలను నియంత్రించగలిగారు. అయితే పర్చూరు వెళ్ళినా చీరాలపై కృష్ణ మోహన్ ఆసక్తి వీడలేదు. మొన్న ఆ మధ్యన పంచాయతీ ఉప ఎన్నికల్లో కరణం బలరాం వర్గీయులతో గొడవ కూడా పడ్డారు. ఒకానొక దశలో ఇరు వర్గాల వారు కొట్టుకున్నారు. దీంతో పార్టీ హై కమాండ్ కు ఇదో తలనొప్పిగా మారింది. ఆమంచి కృష్ణమోహన్ విషయంలో ఎలా ముందుకెళ్లాలో తెలియడం లేదు. బలమైన నేత కావడంతో ఆచితూచి వ్యవహరించాల్సి వస్తోందని వైసీపీలో ఒక రకమైన ప్రచారం జరుగుతోంది. అటు పర్చూరులో సైతం ఆమంచి కృష్ణమోహన్ పరిస్థితి ఏమంత బాగాలేదు. ఆయన పార్టీలో ఉంటారా? ఉండరా? అన్న టాక్ కూడా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆయనపై సొంత పార్టీ నేతలే తిరుగు బాటుబావుట ఎగురవేస్తున్నారు. నియోజకవర్గంలోని చిన్నగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి అసమ్మతి స్వరం వినిపించారు. ఏకంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆమంచి వద్దు జగన్ ముద్దు అని నినదించారు. ఆమంచి కృష్ణమోహన్ ఒంటెద్దు పోకడలను దుయ్యబట్టారు. ఆయన నాయకత్వంలో పనిచేసేది లేదని తేల్చి చెప్పారు. దీంతో అటు చీరాల, ఇటు పర్చూరులో ఆమంచి కొత్త తలనొప్పులు తీస్తున్నారని హై కమాండ్ భావిస్తోంది. ఎప్పటికీ ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు జనసేనలో చేరారు. త్వరలో కృష్ణమోహన్ సైతం చేరుతారని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఎటువంటి సమయంలోనే కృష్ణమోహన్ పై సొంత పార్టీ శ్రేణులు తిరుగుబాటు చేయడం విశేషం. మున్ముందు మాత్రం వైసీపీలో కృష్ణ మోహన్ పెను సంచలనాలకు వేదికయ్యే అవకాశం ఉంది.

## ఏపీ టీడీపీలో ఎగ్జిట్ జోష్...

విజయవాడ, డిసెంబర్ 2,: తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీది విచిత్ర పరిస్థితి. ఆ పార్టీ శ్రేణులు కాంగ్రెస్కు మద్దతు తెలుపుతున్నాయి. నాయకత్వం మాత్రం వ్యూహాత్మకంగా సైలెంట్ గా ఉంది. కొన్నిచోట్ల బిజెపి, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాల్లో టిడిపి జెండాలు కనిపిస్తున్నాయి. పార్టీ శ్రేణులను నియంత్రించే స్థితిలో నాయకత్వం లేదు. అయితే అసలు టిడిపి వ్యూహం అనేది ఏంటన్నది ఎవరికీ అంతు పట్టడం లేదు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవాలన్న బలమైన ఆకాంక్ష టిడిపిలో ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.తెలంగాణ ఎన్నికల ఫలితాల పర్యవసానాలు ఏపీ పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి రేవంత్ రెడ్డి సీఎం అయితే తెలుగుదేశం పార్టీలో ఒక ఊపు వచ్చే అవకాశం ఉంది. కచ్చితంగా అది వచ్చే ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశానికి ఒక టానిక్ లా పనిచేస్తుంది. గత ఎన్నికల్లో కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఏ స్థాయిలో వైసీపీకి సహాయం చేసిందో అందరికీ తెలిసిందే. ఏపీలో వ్యాపారస్తుల మూలాలు, సినీ రంగం ప్రభావం వంటి వాటితో జగన్కు కేసిఆర్ చాలా రకాలుగా సహాయ సహకారాలు అందించారు.వైసిపి గెలుపునకు ఇదో ప్రధాన కారణమైంది.తెలుగుదేశం పార్టీ సైలెంట్ గా ఉన్నా.. మెజారిటీ క్యాడర్ మాత్రం కాంగ్రెస్ పార్టీకి జై కొట్టినట్టు వార్తలు వచ్చాయి. ప్రధానంగా ఓ ప్రధాన సామాజిక వర్గం కాంగ్రెస్కు బాహటంగానే మద్దతు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే.. అది తమ వల్లనేనని.. చంద్రబాబుకు ఇబ్బందులు పెట్టడం వల్లే అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి ఓడిపోయాయని ప్రచారం మొదలు పెడతారు. జనసేనలో సైతం ఓ రకమైన ఆలోచన తీసుకొస్తారు. ఒకవేళ తెలంగాణతో పాటు మిగతా రాష్ట్రాల్లో సైతం కాంగ్రెస్కు అనుకూల ఫలితాలు వస్తే చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తారు. ఒక్క తెలంగాణ ఫలితం తోనే ఏపీ రాజకీయాల్లో టిడిపి అనుసరించే వ్యూహం ఆధారపడి ఉంది. అయితే బీ ఆర్ఎస్ గెలిచినా.. బిజెపికి ఆశించిన స్థాయిలో స్థానాలు వచ్చినా.. అది తెలుగుదేశం పార్టీపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎటువంటి పర్యవసానాలకైనా ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంది. తెలంగాణ ఫలితాల తరువాతే సరికొత్త వ్యూహాలను అమలు చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# బంగారం మాయం... బీఎం ఆత్మహత్య



శ్రీకాకుళం, డిసెంబర్ 2, :బ్యాంకులో బంగారం మాయమైంది. ఖాతాదారులు తాము తీసుకున్న రుణం తీర్చేసినా వాళ్లకు బంగారం అందలేదు. దీంతో వారు కొద్ది రోజులుగా ఆందోళన చేస్తుండగా, ఆరా తీసిన అధికారులు 7 కిలోల బంగారం మాయమైనట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే గోల్డ్ కస్టోడియన్ విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లాలో సంచలనం సృష్టించింది.శ్రీకాకుళం జిల్లా గార ఎస్బీఐలో బంగారం గల్లంతు వ్యవహారం కలకలం రేపింది. ఖాతాదారులు తనఖా పెట్టిన 7 కిలోల బంగారం ఆభరణాలు గల్లంతయ్యాయి. సదరు ఖాతాదారులు రుణాలు తీర్చినా వారికి బంగారం ఇవ్వలేదు. దీంతో వారు ఆందోళనకు దిగారు. దాదాపు రూ.4 కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు అధికారులు గుర్తించారు. ఇది ఇంటి దొంగల పనే అనే అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణకు ముందే బ్యాంకులో పని చేస్తున్న మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పులు తీర్చిన ఖాతాదారులు నగలు ఇవ్వకపోవడంతో నవంబర్ 27న బ్యాంకు ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం రీజనల్ మేనేజర్, ఆడిట్ కారణంగానే జాప్యం జరుగుతోందని, వదంతులు నమ్మొద్దని వారికి సద్దిచెప్పారు. డిసెంబర్ 8 వరకూ ఓపిక పట్టాలని, ఈ లోపే బంగారం అప్పగిస్తామని హామీ ఇచ్చారు. అయితే, బ్యాంకులో ఆడిట్ జరుగుతున్న సమయంలోనే గోల్డ్ లోన్స్ బాధ్యతలు చూసే డిప్యూటీ మేనేజర్ స్వప్నప్రియ నవంబర్ 29న ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బంగారం పక్కదారి పట్టడంతోనే ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బంగారం మాయం వ్యవహారంలో ఉద్యోగుల ప్రమేయం కూడా ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో మరోసారి ఖాతాదారులు బ్యాంకు ముందు ఆందోళనకు దిగారు. అయితే, బ్యాంకులో నగలు మాయమైనట్లు అంతర్గత విచారణలో గుర్తించినా అధికారులు బయటకు పొక్కకుండా జాగ్రత్తపడ్డారు. బంగారం గల్లంతు వ్యవహారంలో స్వప్నప్రియను బాధ్యురాలిని చేస్తూ, నవంబర్ 20 నుంచి సెలవుపై పంపారు. అనంతరం రెండుసార్లు విచారణకు పిలిపించారు. డిసెంబర్ 8న ఖాతాదారులకు కచ్చితంగా బంగారం అప్పగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఈ లోపే మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడడంతో గురువారం పోలీసులను ఆశ్రయించారు. బంగారం మాయం కావడంలో ఉద్యోగుల పాత్రపై అనుమానం ఉందంటూ ఎస్బీఐ రీజినల్ మేనేజర్ రాజు, బ్రాంచి మేనేజర్ సీహెచ్.రాధాకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 7 కేజీల బంగారం ఆభరణాలు (విలువ రూ.4.07 కోట్లు) మాయమైనట్లు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రిన్సెస్ కూల్ ఫోజ్ ఇస్తే ఇలా



మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్ ట్యాలెంట్ ప్లస్ డేరింగ్ అండ్ డ్యాషింగ్ గాళ్ అని చెప్పాల్సిన పనిలేదు. బుల్లి తెర నుంచి పెద్ద తెరకెక్కిన మృణాల్ నట జీవితంలో ఎన్నో సవాళ్లున్నాయి. అవన్నీ అమ్మడిని జీవితంలో మరింత రాటు దేల్చాయి. తనలో డేర్ అండ్ డ్యాషింగ్ క్వాలిటీని అక్కడ నుంచి బిల్డ్ అయిందే. ఇక నటిగా ఆమె స్థానం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆమె ఎంత గొప్ప నటి అన్నది అంతటి టప్ రోల్ నే ఎంతో సునాయాసంగా చేసింది. అలాంటి నటి ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేస్తుంది. అమ్మడితో ఎలాంటి ఎక్స్ పెరిమెంటల్స్ అయినా చేయొచ్చు. అందుకే ఎంతో మంది భామలున్నా..నాని అండ్ కో పనిగట్టుకుని మరీ మృణాల్ ని ఎంపిక చేసారు. కేవలం ట్యాలెంట్ తో మాత్రమే నాని కల్పించిన అవకాశం. నాని సరసన హీరోయిన్లు అంటే కచ్చితంగా వాళ్లు గ్రేట్ పెర్ఫార్మర్స్ అవ్వాల్సిందే. అమ్మడు కాంపిటీషన్ వరల్డ్ లో ఏమాత్రం తగ్గదు. సమయం..సందర్భాన్ని బట్టి తనలో సెకెండ్ యాంగిల్ ని కూడా బయటకు తెస్తుంటుంది. కుర్రకారుని హీటెక్కించే ఫోటోలతో నెట్టింట సంచలనం రేపుతుంటుంది. తాజాగా మృణాల్ కూల్ లుక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. అందులో అమ్మడు బ్లాక్ దుస్తుల్లోకి దూరిపోయింది. టాప్ గీతలతో కూడిన డిజైన్ పై మ్యాచింగ్ బాటమ్ ధిరంచింది. అన్నింటికి మించి వేసుకున్న ఉంగరాలు వేళ్లను మరింత అందంగా తీర్చిదిద్దాయి. చెక్క కుర్చీపై అమ్మడి భంగిమలు ఇంట్రెస్టింగ్. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు తమదైన శైలిలో ప్రపోజ్ చేస్తున్నారు. హార్ట్ ఎమోజీలతో ఇన్ బాక్స్ నిండిపోతుంది.

## 75 మిలియన్ కి పైగా వ్యూస్ తో "సలార్" సునామి.!




ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్ లో మాట్లాడుకుంటున్న మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ చిత్రమే "సలార్". ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో మొట్టమొదటి సారిగా వస్తున్నా ఈ సెన్సేషనల్ యాక్షన్ ప్రాజెక్ట్ పై ఉన్న హైప్ కోసం ఆడియెన్స్ కి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక అవైటెడ్ ట్రైలర్ ని కూడా మేకర్స్ రిలీజ్ చేయగా దీనికి ఇప్పుడు అన్ని భాషల్లో కూడా ఒక మాసివ్ రెస్పాన్స్ అయితే నమోదు అవుతుంది. మరి ఈ ట్రైలర్ వచ్చి ఇంకా 24 గంటలు కంప్లీట్ కాకుండానే ఎన్నో రికార్డ్స్ సెట్ చేస్తుంది. మొత్తం ఐదు భాషల్లో రిలీజ్ అయ్యిన ఈ ట్రైలర్ అయితే ఈ ఐదు భాషల్లో ఇప్పుడు ఏకంగా 75 మిలియన్ కి పైగా వ్యూస్ ని క్రాస్ చేసేసి సత్తా చాటుతుంది. దీనితో ఈ సినిమా పట్ల ఆడియెన్స్ ఏ లెవెల్లో ఆసక్తిగా ఉన్నారో అర్ధం చేసుకోవచ్చు. మరి ఈ మొత్తం 24 గంటల్లో అయితే ఈ మార్క్ 100 మిలియన్ దాటినా కూడా ఎలాంటి ఆశ్చర్యం లేదని చెప్పాలి. మరి ఆ స్టాట్స్ ఎంత వస్తాయో అనేది చూడాల్సిందే.

## పాన్ ఇండియా లెవెల్లో "సిల్క్ స్మిత" బయోపిక్



తెలుగు చలన చిత్ర పరిశ్రమ దగ్గర గ్లామ్ సాంగ్స్ లో అయితే ఒక స్టాండర్డ్స్ ని సెట్ చేసి సరికొత్త ట్రెండ్ తీసుకొచ్చిన నటి సిల్క్ స్మిత కోసం ప్రత్యేకంగా చెప్పాలిన పని లేదు. విజయలక్ష్మి వడ్లపాటిగా వెండితెరకు పరిచయం అయ్యిన తాను అక్కడ నుంచి సిల్క్ స్మితగా ఇండియన్ సినిమాని ఊపేసిన తాను తన ఆన్ స్క్రీన్ లైఫ్ కోసం చాలా మందికి తెలిసి ఉండొచ్చు కానీ ఆమె విషయంలో తెలియని కోణం కోసం చాలా మందికి తెలియకపోవచ్చు. మరి దానిని కూడా తెలిజేసే ప్రయత్నంగా దర్శకుడు జయరాం అలాగే నిర్మాత ఎస్ బి విజయ్ ల కలయికలో అయితే చేస్తున్నారు. టైటిల్ కూడా "సిల్క్ స్మిత" అనే అనౌన్స్ చేసి పాన్ ఇండియా భాషల్లో ఈ సినిమా ప్లాన్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ చిత్రంలో సిల్క్ స్మిత పాత్రని రీసెంట్ గా నటసింహ బాలకృష్ణతో "వీరసింహా రెడ్డి" చిత్రంలో స్పెషల్ సాంగ్ లో కనిపించిన నటి చంద్రిక రవి పోషిస్తుండగా ఆమెపై ఫస్ట్ లుక్ పోస్టర్ ని కూడా ఇప్పుడు మేకర్స్ రివీల్ చేశారు. మరి ఇందులో ఆమె పర్ఫెక్ట్ గా సూట్ అయ్యింది అని చెప్పాలి. మరి అన్ని పనులు కంప్లీట్ చేసుకొని ఈ చిత్రం అతి త్వరలోనే రిలీజ్ కి సిద్ధం కానుంది.

# యానిమాల్.. ఆ సీన్ ఎగిరిపాయే..



సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమా మొదటిరోజు బాక్సాఫీస్ వద్ద ఊహించని స్థాయిలో కలెక్షన్స్ సొంతం చేసుకుంది. బాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ ఏడాది బెస్ట్ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాల్లో ఒకటిగా నిలిచిన యానిమాల్ ఇటు సౌత్ ఇండస్ట్రీలో కూడా అంతకుమించి అనేలా ఇంపాక్ట్ చూపించడం విశేషం. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా మీడియం రేంజ్ హీరోలకు దీటుగా కలెక్షన్స్ అందుకోవడం ఆశ్చర్యనే కలిగిస్తోంది. ఇక నటుడిగా ప్రతి సన్నివేశంలోనూ రణబీర్ మిగతా యాక్టర్స్ ను డామినేట్ చేస్తూ వచ్చాడు. దర్శకుడు సందీప్ పూర్తిస్థాయిలో రణబీర్ టాలెంట్ ను వాడుకున్నాడు. కేవలం రొమాంటిక్ సన్నివేశాల్లోనే కాకుండా యాక్షన్ ఎపిసోడ్స్ లోనూ అతను చూపించిన షేడ్స్ ఇందులో బాగా వర్క్ అవుట్ అయ్యాయి. అయితే సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ తోనే ఈ సినిమాను మొదటి రోజు చూడాలి అని ఓ వర్గం ఆడియెన్స్ డిసైడ్ అయ్యారు. దర్శకుడు సందీప్ రెడ్డివంగా ట్రైలర్ నుంచి పాటల వరకు అన్నీ కూడా సినిమాపై హైప్ క్రియేట్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకున్నాడు. అయితే ఒక కీలకమైన సన్నివేశం లేకపోవడం మాత్రం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది పాపా మేరీ జాన్(నాన్నా నువ్వే ప్రాణం) పాట లిరికల్ వీడియో విడుదల చేసినప్పుడు అందులో ఒక చోట రన్బీర్ కపూర్ తాగేసి విమానంలో డ్రైవింగ్ కంట్రోల్ తన చేతిలోకి తీసుకుంటాడు. తన సిక్కు గ్యాంగ్ చూస్తుండగా అతను అలా చేస్తుంటే.. అప్పుడు బ్యాక్ గ్రౌండ్ స్కోర్, హీరో ఎక్స్ ప్రెషన్లు బాగా హైలెట్ అయ్యాయి. వెండితెర పై ఈ సీన్ ఎలా ఉంటుందో అని ఓ వర్గం ఫ్యాన్స్ థియేటర్ లో చూడగా అసలు అది ఎక్కడ లేకపోవడం షాక్ అయ్యారు. అసలు సందీప్ అంత మంచి సన్నివేశాన్ని ఎందుకు తీసేసాడు అనే విధంగా ఇప్పుడు సోషల్ మీడియాలో కామెంట్స్ వస్తూ ఉన్నాయి. దాన్ని తీసే బదులు ఫస్ట్ హాఫ్ లో కొన్ని సన్నివేశాలు అలాగే సెకండ్ హాఫ్ లో హీరోయిన్ కు సంబంధించిన మరికొన్ని సన్నివేశాలు తొలగిస్తే సరిపోయేది అనేలా కూడా అభిప్రాయాలు వస్తూ ఉన్నాయి. మరి ఈ విషయంలో దర్శకుడు సందీప్ రెడ్డి ఇంటర్వ్యూలలో ఏమైనా స్పందిస్తాడో లేదో చూడాలి.

# KGF సలార్.. ఆమ్లెట్ తిప్పేసిన నీల్?



కేజిఎఫ్ సినిమాతో కన్నడ సినిమా ఇండస్ట్రీ స్థాయిని పెంచిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పుడు సలార్ సినిమాతో అంతకుమించి అనేలా సక్సెస్ అందుకోబోతున్నాడు అనే విధంగా ఫ్యాన్స్ నుంచి అయితే మంచి కామెంట్స్ వచ్చాయి. కానీ నిన్న విడుదలైన ట్రైలర్ పై మాత్రం విభిన్న తరహాలో అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఈ ట్రైలర్ అయితే అనుకున్నంత స్థాయిలో ఆకట్టుకోలేదని, నీల్ KGF ఆమ్లెట్ ను తిప్పేసి సలార్ మసాలా కలిపాడు అనేలా కూడా కామెంట్స్ వస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాకు కేజిఎఫ్ కు లింక్ ఉంటుందేమో అని మొదట చాలా రకాల గాసిప్స్ వినిపించాయి. అయితే అందులో ఎలాంటి నిజం లేదు అని డైరెక్ట్ గానే దర్శకుడు క్లారిటీ ఇచ్చేశాడు. ఇది పూర్తిగా మరొక ప్రపంచంలో నడిచే కదా అని వివరణ ఇవ్వడంతో సలార్ ఎలా ఉంటుందో అని అనుకున్నారు. అయితే ఈ సినిమా కేజిఎఫ్ కు పెద్దగా లింకు లేకపోయినప్పటికీ దాదాపు అక్కడ ఉన్న వాతావరణం ఇందులోను కనిపిస్తోందని ట్రైలర్ తో అర్థమైంది. అంతేకాకుండా క్యారెక్టర్ల ఎలివేషన్స్ ఇలా ప్రతి ఒక్కటి కూడా కేజిఎఫ్ తరహా షేడ్స్ కనిపిస్తూ ఉండడం మైనస్ గా మారే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. దర్శకుడు తన మార్కుకు తగ్గట్టుగా డార్క్ తరహా యాక్షన్ హైలెట్ చేయబోతున్నట్లు ట్రైలర్ తో క్లారిటీ వచ్చేసింది. అయితే ఇందులో కేజిఎఫ్ లో ఎలాగైతే హీరో చిన్నప్పుడు క్యారెక్టర్ ఉంటుందో ఇప్పుడు సలార్ లో కూడా ప్రభాస్ దేవా క్యారెక్టర్ ను హైలెట్ చేశారు. అక్కడ అమ్మ కోరిక కోసం అయితే ఇక్కడ స్నేహితుడి కోసం ఎంత దూరమైనా వెళ్లే హీరోగా చూపించారు. కేజిఎఫ్ సామ్రాజ్యంకు తగ్గట్టుగానే సలార్ ఖాన్ సార్ అనే ఒక సామ్రాజ్యాన్ని హైలెట్ చేశారు. ఇక యాక్షన్ సన్నివేశాలు కూడా దాదాపు కేజిఎఫ్ కు మ్యాచ్ అవుతున్నాయి. అంతేకాకుండా కేజిఎఫ్ లో ఉన్న చాలా మంది నటీనటులు సలార్ లో కూడా ఉండడం తో ఆ తరహా అభిప్రాయాలు అయితే వస్తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ KGF తరహాలో లింక్స్ ఉండడం సినిమాపై కొంత ప్రభావం చూపే అవకాశం అయితే ఉంది. అసలే ప్రభాస్ సక్సెస్ లేక సతమతమవుతున్న తరుణంలో ఈ తరహా నెగెటివిటీ పాయింట్స్ ఫ్యాన్స్ కంగారు పెడుతోంది. మరి దర్శకుడు ప్రశాంత్ మొత్తం సినిమాతో ఎంతవరకు మెప్పిస్తాడో చూడాలి.

## మాస్ అవతార్ లో విశాల్ 32 టైటిల్, ఫస్ట్ లుక్ వచ్చేసింది.!

కోలీవుడ్ యాక్షన్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "మార్క్ ఆంటోనీ" తర్వాత తాను చాలా కాలం తర్వాత మళ్ళీ ఫామ్ లోకి రాగ ఈ చిత్రం తర్వాత మళ్ళీ తన మాస్ దర్శకుడు హరితో సాలిడ్ ప్రాజెక్ట్ ని తాను అనౌన్స్ చేసాడు. మరి ఈ చిత్రం విశాల్ కెరీర్ లో 32వ సినిమా ఇది కాగా మేకర్స్ ఆల్రెడీ షూటింగ్ కూడా స్టార్ట్ చేశారు. అయితే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేస్తామని ఆల్రెడీ కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రం నుంచి విశాల్ పై ఓ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసి ఈ చిత్రానికి "రత్నం" అనే టైటిల్ ని ఫిక్స్ చేశారు. అలాగే ఈ లుక్ లో విశాల్ మంచి పవర్ ఫుల్ గా ఓ చేతిలో కత్తి మరో చేతిలో నరికేసిన తలతో అయితే కనిపిస్తున్నాడు. దీనితో ఈ సినిమాలో ఏ రేంజ్ వైలెన్స్ ఉంటుందో అర్ధం అవుతుంది. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా 2024 వేసవి కానుకగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్టుగా విశాల్ కన్ఫర్మ్ చేసాడు.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.